
# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 14-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:181 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నిబంధనలు బ్రేక్ చేసిన ఫోన్‌పే

యూపీఐ చెల్లింపుల రంగంలో అగ్రగామిగా కొనసాగుతూ, త్వరలో ఐపీఓకు రాబోతున్న ఫోన్‌పే సంస్థకు అనూహ్య పరిణామం ఎదురైంది. నిబంధనల ఉల్లంఘన కారణంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఈ సంస్థకు రూ. 21 లక్షల జరిమానా విధించింది. ప్రీపెయిడ్ పేమెంట్ సాధనాలకు (పీపీఐ) సంబంధించిన నిబంధనలను ఫోన్‌పే పాటించలేదని ఆర్బీఐ స్పష్టం చేసింది.

## గ్రూప్-1 పోస్టులను రూ.1,700 కోట్లకు

# అమ్ముకున్నారు

### రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

- ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం
- యూరియాను కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని మండిపాటు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- "రేవంత్ రెడ్డి దమ్ముంటే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు
- రైలు కింద తలపెడతా కానీ కాంగ్రెస్‌లో చేరనన్న వ్యక్తి రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**గద్వాల,సెప్టెంబర్13,(నిజం చెపుతాం)**

తెలంగాణ రాజకీయాలు మరోమారు వేడెక్కాయి. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించి ఎన్నికలకు వస్తే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందామని అన్నారు. "రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు. ఎన్నికల్లో చూసుకుందాం" అని వ్యాఖ్యానించారు. రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. గద్వాల బీఆర్ఎస్ సభలో కేటీఆర్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆయన నిజంగా మగాడైతే ఆ పది మంది ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలి. అప్పుడు ఎన్నికల్లో ప్రజలు ఎవరి పనితీరు బాగుందో నిర్ణయిస్తారు" అని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ మాటను ఎందుకు గుర్తుచేసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. "అవసరమైతే రైలు కింద తలపెడతా కానీ కాంగ్రెస్‌లో చేరను అని చెప్పిన వ్యక్తి ఆయనే. ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారాను అంటున్నారు. అది నిజంగా నియోజకవర్గ అభివృద్ధి కోసమా లేక ఆయన సొంత అభివృద్ధి కోసమా?" అని నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ పలు సంచలన ఆరోపణలు చేశారు.



## దేశ రక్షణకు తయారీ రంగం

# చాలా ముఖ్యం

- ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారికి మన సైన్యం గుణపాఠం చెప్పిందన్న ప్రధాని
- ఆపరేషన్ సిందూర్‌లో మన ఆయుధాలే మనల్ని కాపాడాయి: నరేంద్ర మోదీ
- మణిపూర్ సైనికుల త్యాగాలను కొనియాడిన ప్రధాని
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**సెప్టెంబర్13,(నిజం చెపుతాం)**

దేశంలో తయారైన ఆయుధాలే 'ఆపరేషన్ సిందూర్' సమయంలో దేశాన్ని కాపాడాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం కనబరిచిన ధైర్యసాహసాలను, నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. శనివారం మిజోరం రాజధాని ఐజ్వాల్, మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జరిగిన సభల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా మన సైనికులు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ ఆపరేషన్‌లో మన సైన్యం ప్రదర్శించిన శక్తిని, పరాక్రమాన్ని యావత్ ప్రపంచం చూసిందని తెలిపారు. "ఈ విజయంలో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాలు అత్యంత కీలక పాత్ర పోషించాయి. దేశ భద్రతకు మన ఆర్థిక వ్యవస్థ, తయారీ రంగం బలోపేతం కావడం చాలా ముఖ్యం" అని మోదీ వివరించారు. దేశం గర్వపడేలా మన సైనికులు పాకిస్థాన్ సైన్యంపై నిర్ణయాత్మక దెబ్బ తీశారని ఆయన పేర్కొన్నారు. ఇంఫాల్‌లోని చారిత్రక కాంగ్లా కోటలో జరిగిన సభలో ప్రధాని మాట్లాడుతూ, మణిపూర్‌కు చెందిన ఎందరో బిడ్డలు దేశ రక్షణలో భాగంగా సరిహద్దుల్లో సేవలు అందిస్తున్నారని కొనియాడారు.



## నేడు, రేపు భారీ నుంచి

# అతిభారీ వర్షాలు

- నిర్మల్, నిజామాబాద్ సహా ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక
- వాగులో చిక్కుకున్న యువకుడిని తాళ్ల సాయంతో రక్షించిన పోలీసులు
- వరద ఉద్ధృతికి మానేరు నదిలో చిక్కుకున్న నాలుగు ట్రాక్టర్లు

**హైదరాబాద్,సెప్టెంబర్13,(నిజం చెపుతాం)**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తెలంగాణలో బీభత్సం సృష్టిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. హనుమకొండ జిల్లాలో అర్ధరాత్రి వేళ ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటేందుకు ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలో చిక్కుకున్న ఓ యువకుడిని పోలీసులు చాకచక్యంగా కాపాడారు.

## విశాఖపట్నం-తిరుపతి మధ్య

# స్పెషల్ సర్వీసులు

- తిరుపతి-అనకాపల్లె రూట్‌లోనూ రైళ్లు
- సంబల్‌పూర్-ఇరోడ్ మధ్య కూడా ప్రత్యేక రైళ్లు
- వివరాలు వెల్లడించిన దక్షిణ మధ్య రైల్వే



**అమరావతి,సెప్టెంబర్13,(నిజం చెపుతాం)**

రైలు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు వివిధ మార్గాల్లో మొత్తం 52 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రత్యేక సర్వీసులు సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

## ఆల్ టైమ్ రికార్డు స్థాయికి చేరిన

# బంగారం, వెండి ధరలు

- తులం బంగారం ధర రూ. 1,09,707కు చేరిక
- వారంలోనే రూ. 1,670 పెరిగిన పసిడి
- కిలో రూ. 1,28,008కి చేరిన వెండి ధర
- అంతర్జాతీయ అనిశ్చితితో సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు

**సెప్టెంబర్13,(నిజం చెపుతాం)**

దేశంలో బంగారం ధరలు సరికొత్త శిఖరాలను తాకాయి. ఊహించని విధంగా పరుగుతూ 10 గ్రాములు బంగారం ధర రూ. 1.09 లక్షల మార్కును అధిగమించి, ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది. బంగారం బాటలోనే వెండి కూడా దూసుకెళుతూ రికార్డులు సృష్టిస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి కారణంగా మదుపరులు బంగారం, వెండిని సురక్షితమైన పెట్టుబడులుగా భావించడమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) విడుదల చేసిన గణాంకాల



ప్రకారం, శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,09,707 వద్ద స్థిరపడింది.

## తెలంగాణ జల ప్రయోజనాలకు

# కట్టుబడి ఉన్నాం

- 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71 శాతం డిమాండ్ చేస్తున్నాం
- న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తాం
- ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్13,(నిజం చెపుతాం)**



ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా నీటిపారుదల రంగనిపుణులు, న్యాయనిపుణులతో శనివారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి) సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ జల ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని.. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71 శాతం డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు

## నిజామాబాద్‌కు త్వరలో

# వందే భారత్ రైలు

- బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్
- కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు రైల్వే ప్రయాణం మరింత దగ్గర
- ప్రయాణికులకు తొందరగా దూసుకుపోవడానికి ముందుకు వస్తున్న వందే భారత్
- ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా మధ్య రైల్వే లైన్ కు మాజీ సీఎం కేసీఆర్ సంతకం చేయలేదు
- కేవలం కేంద్ర ప్రభుత్వం స్వంత నిధులతో మాత్రమే పనులు చేస్తున్నాం




నిజామాబాద్): నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ ముంబైల మధ్య వందేభరత్ రైలు కోసం ప్రయత్నిస్తున్నానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్( పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ ఛాంబర్స్ ఆఫ్ కామెర్స్ అండ్ ఇండస్ట్రీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షులుగా రాజు, కార్యదర్శిగా శ్రీనివాసరావు, బెజవాడ గణేష్ గుప్తాల చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా మధ్య రైల్వే లైన్ కు మాజీ సీఎం కేసీఆర్ సంతకం చేయలేదని గుర్తు చేశారు.కేవలం కేంద్ర ప్రభుత్వం స్వంత నిధులతో మాత్రమే పనులు చేస్తున్నమన్నారు.

## ఓటరు జాబితా సవరణలో

# కీలక మార్పు

- గుర్తింపు పత్రాల జాబితాలోకి ఆధార్ కార్డు
- రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈసీ నిర్ణయం
- ప్రస్తుతం ఉన్న 11 పత్రాలకు అదనంగా ఆధార్




**న్యూఢిల్లీ,సెప్టెంబర్13,(నిజం చెపుతాం)**

ఓటరు జాబితా సవరణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా చేపట్టే ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా, ఓటరు గుర్తింపు కోసం సమర్పించే ధ్రువపత్రాల జాబితాలో ఆధార్ కార్డును కూడా చేర్చాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు (సీఈవోలకు) స్పష్టమైన సూచనలు జారీ చేసింది.ఓటరు జాబితా వెరిఫికేషన్ కోసం ప్రస్తుతం పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి 11 రకాల డాక్యుమెంట్లను మాత్రమే అనుమతిస్తున్నారు. అయితే, ఈ జాబితాలో ఆధార్‌ను కూడా చేర్చాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నేనావత్ కిషన్ నాయక్

డిండి (దేవరకొండ) సెప్టెంబర్ 13 నిజంచెపుతాం: దేవరకొండ మండలం గన్యనాయక్ తండ గ్రామంలో లైన్స్ క్లబ్ ఆప్ దేవరకొండ యశోద హాస్పిటల్ మలక్ పేట హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నేనావత్ కిషన్ నాయక్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారని తెలిపారు,ఈ పరీక్షలలో షుగర్, బీపీ, కంటి ,ఈసీజీ ,గైనిక్ తదితర పరీక్షలు నిర్వహించారని తెలిపారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు,స్థానిక తాజా మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ ,జెడ్.సి వనం శ్రీనివాసులు, గాజుల రాజేష్ లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల15న తహసిల్దార్ కార్యాలయ దిగ్బంధనం

**- 20న గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయండి**
**- బోయ లింగస్వామి మాదిగఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి**

చౌటుప్పల్,సెప్టెంబర్13(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6వేల రూపాయల చేయూత,పెన్షన్ దారులకు 4వేల రూపాయల పెన్షన్ పెంచి ఇవ్వాలని,కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులకు 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు.లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తామని ఎంఆర్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హెచ్చరించారు. శనివారం చౌటుప్పల్ పట్టణం లోని మార్కెట్ యార్డు హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఈ నెల15వ తేదీన మండల రెవెన్యూ కార్యాలయాల దిగ్బంధనం,మరియు 20వ తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచి ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం వేలాదిమంది వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులతో ఎమ్మార్వో కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరి మార్చుకొని వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని మరియు నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్,వికలాంగుల హక్కుల సంఘం జిల్లా నాయకులు ఎర్ర వీరయ్య,ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్,ఎమ్మార్పీఎస్ తల్లసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ కుమార్,వికలాంగుల సంఘం మండల నాయకులు గడ్డం ప్రభాకర్ లు పాల్గొన్నారు.



# బాలుర వసతి గృహములో తల్లిదండ్రుల సమావేశం

డిండి సెప్టెంబర్ 13 నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహము డిండి (గుండ్లపల్లి) నందు తల్లి దండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. వసతి గృహంలో కల్పిస్తున్న వసతుల గురించి వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్ నాగరాజు వివరించడం జరిగినది.ముఖ్య అతిధులుగా మెడికల్ సూపర్వైజర్ శ్రీనివాసులు,ఎంపీపీస్ ప్రధానోపాధ్యాయులు రామారావు , విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ ఖాజారహమతుల్లాహ్, ఏఎన్ఎం రుక్సానా, తల్లిదండ్రులు, విద్యార్థులు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.




# పీహెచ్ సీని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర హెల్త్ డైరెక్టర్




యాదగిరిగుట్ట,సెప్టెంబర్13(నిజంచెపుతాం) మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి ప్రసవ, మందులు,ల్యాబ్, పేషంట్ గదులను పరిశీలించారు. ప్రతినెల ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసవాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్, పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పావని, డాక్టర్ హరీష్ కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ మూల్యాంక, డాక్టర్ నీలిమ,సీహెచ్ఓ వెంకటయ్య మరియు వైద్య సిబ్బంది ఈశ్వర్ చందర్, సక్కుబాయి,లావణ్య,అశ్విని, హేమలత, మమత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా యూరియా పంపిణీ, మండల స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలి,

**- డిఏఓ,డిసిఓ,తహసిల్దార్లు, ఎంపీడీవోలు,ఎంఏఓలతో యూరియా సరఫరా (పంపిణీ) పై సమీక్ష సమావేశం నిర్వహించిన**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 13 (నిజం న్యూస్) శనివారం మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు,వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా సరఫరా పై జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయుటకు ఇప్పటికే వేసుకున్న ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి రైతు వేదికలు, ప్రాథమిక సహకార సొసైటీలు, తదితర కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో కచ్చితంగా ఉండాలని, రైతులకు వస్తున్న స్టాక్ వివరాలను తెలియపరచి వారిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలను సేకరించి వారికి యూరియాలు సరఫరా చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, టెంట్స్, చైర్స్ , సదుపాయాలు కల్పించాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, యూరియా పంపిణీ విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, గణేష్, కృష్ణవేణి,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు అజ్మీరా శ్రీనివాసరావు, విజయ్ చంద్ర, శ్రీనివాస్,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల,కస్తూర్బా స్కూలు విద్యార్థులకు డ్రగ్స్,మొబైల్ వాడకాలపై అవగాహన కార్యక్రమం






**- ముఖ్య అతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ ఎస్ఐ భార్గవ**

చౌటుప్పల్,సెప్టెంబర్13 (నిజం చెపుతాం):లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాల,మరియు కస్తూర్బా స్కూల్ నందు"యువ వికాస్" కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా సభ్యులు ఎర్రమంద శ్రీనివాస్ మరియు పూర్ణ శశికాంత్ లు హాజరై మోటివేషనల్ మరియు డ్రగ్స్,అధికంగా మొబైల్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ భార్గవ్ విచ్చేసి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లిదండ్రుల పేరును,ఉపాధ్యాయుల గౌరవాన్ని నిలబెట్టి దేశ అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు.లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల అభ్యుదయ మానస పుత్రిక,యువ వికాస్, కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. మోటివేషన్ స్పీకర్ ఎర్రమద శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం,లక్ష్యసాధనపై ప్రేరణత్మక ఉపన్యాసాలు అందించడంతోపాటు,వారితో ప్రత్యేకంగా ఇంట్రడక్షన్ నిర్వహించి వారి సందేహాలను నివృతి చేశారు.మోటివేషనల్ స్పీకర్ పూర్ణ శశికాంత్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలపై చర్చిస్తూ,సమయం,విలువ,కష్టపడి చదివే అలవాటు,ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం,టీం వర్క్ ప్రాధాన్యత గురించి విద్యార్థులను ప్రేరేపించారు.నేటి యువతలోని శక్తి సద్వినియోగం అవ్వాలన్నారు.ప్రతి విద్యార్థి లీడర్షిప్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్,టెక్నాలజీ వినియోగం,సర్వీస్ మైండ్ సెట్ వంటి అంశాలపై విద్యార్థులను దృఢంగా ముందుకు నడిపేలా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్,కార్యదర్శి ఎండి అతహర్ పాషా,కోశాధికారి సిల్వేరు మంగయ్య,ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా,జిల్లా సభ్యులు గోశిక కరుణాకర్,కటకం ప్రశాంత్,దాచేపల్లి శ్రీనివాస్,గోవర్ధన్ రెడ్డి,సత్యనారాయణ చారి,సంపూర్ణ చారి,గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు,కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆలేరు ఎన్సిసి అధికారి వెంకటేష్‌కు పదోన్నతి

ఆలేరు సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఫస్ట్ ఆఫీసర్గా పదోన్నతి పొందారు.గత సంవత్సరం నాగపూర్ ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠినమైన శిక్షణ పూర్తి చేసిన ఆయనకు వరంగల్ మామునూరు పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై,లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారెలు ర్యాంకులు అలంకరించారు.2015 నుండి ఆలేరులో ఎన్సిసిని విజయవంతంగా నిర్వహిస్తున్న వెంకటేష్ ఇప్పటికే డిజి కమాండేషన్ కార్డు అవార్డు పొందారు.ఈ సందర్భంగా సహచర అధికారులు,ఆర్మీ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# సమాచారాన్నివ్వకుండా లోయర్ మానేరు డ్యాం నుండి నీటిని విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి,టేకుమట్ల (నిజం న్యూస్) సెప్టెంబర్ 13: భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని మానేరు వాగు వద్ద వరద ప్రవాహానికి చిక్కుకున్న ట్రాక్టర్ డ్రైవర్ల ని సురక్షితంగా బయటికి చేర్చిన స్థానిక ఎస్ఐ సుధాకర్. అనంతరం సమాచారం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మానేరు వాగును శుక్రవారం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ... ప్రజలకు, అధికారులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే అలుగునూరు లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలి మానేరు తీర ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో ఒక్కసారి వరద ఉధృతి పెరిగింది. ఈ క్రమంలోనే భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి - పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య ఉన్న వాగులో స్థానికులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కొరకు రెవెన్యూ, పోలీసు శాఖల అనుమతితో ఇసుకను ట్రాక్టర్ లలో నింపుకునే క్రమంలో వరదకు ట్రాక్టర్లు కొద్దిదూరం కొట్టుకుపోయాయి. స్థానిక ప్రజలు, టేకుమట్ల పోలీసుల సహాయంతో వాగులో చిక్కుకున్న నలుగురిని ప్రాణాపాయంతో ఒడ్డుకు చేర్చారు. కాగా, నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విషయం తెలుసుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే నిజామాబాద్ పర్యటన ముగించుకుని నేరుగా రాత్రి 8 గంటల సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను ఎమ్మెల్యే అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. వివిధ ప్రసార మాధ్యమాలల్లో సమాచారం ఇవ్వకుండానే లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కాగా, చాకచక్యంతో వ్యవహరించి వాగులో చిక్కుకున్న నలుగురిని కాపాడిన స్థానికులను, చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.



# ప్రెస్ క్లబ్ కమిటీకి సన్మానం చేసిన సిఐ కమలాకర్

జడ్చర్ల సెప్టెంబర్ 13, (నిజం చెపుతాం) నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కమిటీకి జడ్చర్ల టౌన్ సిఐ కమలాకర్ , ఎస్సైలు జయప్రసాద్ , మల్లేష్ , ఖాదర్ మరియు సిబ్బందితో సన్మానం చేయడం జరిగింది, జడ్చర్ల మండల పోలీస్ స్టేషన్ సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సిఐ కమలాకర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసే విలేకరుల వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ కమలాకర్ ఎస్సైలు జయప్రసాద్ మల్లేష్ ఖాదర్ మరియు సిబ్బంది పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ ప్రధాన




కార్యదర్శి సుల్తాన్ ఉపాధ్యక్షుడు శేఖర్ జాయింట్ సెక్రెటరీ లు మల్లేష్ మరియు ప్రభాకర్ కార్యనిర్వాహక మండలి సభ్యులు శ్రీనివాస్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు..



**- కుమ్మరి కుంట్ల నాగన్న సీఐటీయూ పట్టణ కార్యదర్శి 2 వ రోజు నిరహార దీక్షా**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్,13 (నిజం న్యూస్ )తమ సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా నిరాహార దీక్షలు ఆర్డిఓ ఆఫీస్ దగ్గర చేయడం జరుగుతుంది ఆ దీక్షలను ప్రారంభిస్తూ కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ కాంటినెంట్ పార్ట్ టైం వర్కర్లుగా గత 30 సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు కానీ ఇప్పుడు 2021 నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 ప్రకారం. వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు ఇచ్చారు దీని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయి కావున జీవో నెంబర్ 64 ను అమలు నిలిపివేయాలని ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరర్లకు తగు ఆదేశాలు ఇవ్వాలి గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకి పూర్తి వేతనం చెల్లించాలి మరణించిన కార్మికులకు కుటుంబ సభ్యులను డైలీ వేజ్ వర్కర్లుగా నియమించాలి విద్యార్థులతోపాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం మరియు ఐడి కార్డు ఇవ్వాలి 0 ప్రతి వర్కర్ కి 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పతి వర్కర్ కి ఐదు లక్షలు ఇవ్వాలి చనిపోతే మట్టి ఖర్చుల కింద 50 వేల రూపాయలు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లేకపోతే రేపు రాబోయే కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న వర్కర్లందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న భుఖ్య మహేష్ హలవత్ లింగా పెనక ముత్తయ్య జే మంగ కే ఇంద్రమ్మ ఎస్ నాగరాజు లత మంగలాల్ వెంకన్న కుమార్ రాములమ్మ యాకమ్మ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్పో పాంప్లెంట్ ఆవిష్కరణ చేసిన సీఐ కమలాకర్

జడ్చర్ల సెప్టెంబర్13, (నిజం చెపుతాం) పట్టణంలోని ఫోటోగ్రాఫర్స్ యూనియన్ భవనంలో హైదరాబాదులో జరగనున్న ఫోటో ఎక్స్పో కి సంబంధించినటువంటి పాంప్లెట్ ని సి ఐ కమలాకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో సిఐ కమలాకర్ జడ్చర్ల ఫోటో గ్రాఫ్ మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, మౌళి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తా





**- చిట్యాల మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్ ..**
**- సుమారు రూ.903 లక్షల వ్యయంతో గ్రావెల్, బీటీ రోడ్లు మరియు నాపాక దేవాలయ అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

జయశంకర్ భూపాలపల్లి, చిట్యాల(నిజం న్యూస్)సెప్టెంబర్ 13: భూపాలపల్లి నియోజకవర్గంలోని పల్లెల్లో రవాణా సౌకర్యాలను బలోపేతం చేసేందుకు అంతర్గత రహదారుల పనులు వేగవంతం చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. సుమారు రూ.903 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో గ్రావెల్ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఒడితల గ్రామంలో ఒడితల నుండి మొరంచవాగు వరకు రూ.50 లక్షలు మరియు ఆర్ అండ్ బీ రోడ్డు ఒడితల నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు రూ.50 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, జడల్ పేట గ్రామంలో జడల్ పేట నుండి పాసిగడ్డ తండా వరకు రూ.162 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, రామచంద్రాపూర్ గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, పంచాయతీ రాజ్ రోడ్డు గుంటూరుపల్లి నుండి చిట్యాల రోడ్డు వరకు రూ.144 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, చింతకుంటరామయ్యపల్లి గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.100 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నైన్ పాక గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. నాపాక దేవాలయం నుండి మామిడితోట వరకు రూ.40 లక్షలు, ఎస్సీ కాలనీ నుండి మొరంచ బ్రిడ్జి వరకు రూ.20 లక్షలు, చెంచుకాలనీ నుండి పాశిగడ్డ తండా వరకు రూ.207 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నాపాక సర్వతోభద్ర ఆలయంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. అనంతరం రూ.100 లక్షలతో ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఈనెల 19వ తేదీన గిరిజనుల రాష్ట్ర వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

**- కె.గాంధీ నాయక్,బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షులు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (నిజం న్యూస్)లంబాడీలను ట్రైబల్ జాతి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఈనెల 19వ తేదీ ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపు ఇస్తున్నట్లు కర్నావత్ గాంధీ నాయక్ బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ ధర్నాలో పాల్గొని సోయిలేనీ సోయం బాబురావుకి, తెల్లం వెంకట్రావుకు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ డిజిపి డిటి నాయక్,మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎంపీ కవిత,ఉస్మానియా యూనివర్సిటీ కరాటే రాజు ఓయూ చైర్మన్,ఎల్ హెచ్ పి ఎస్ జాతి అధ్యక్షులు మూడవత్ శ్రీనివాస్ నాయక్ సంపత్ నాయక్ జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రవి నాయక్ ట్రైబల్ చేసి చైర్మన్ ,గిరిజన శక్తి నాయకులు శరత్ నాయక్ కుల సంఘ నాయకులు అందరి చేతుల మీదగా శుక్రవారం నాడు చలో హైదరాబాద్ లంబాడీల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గిరిజన గిరిజనేతర ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ సుబ్బు నాయక్ సురేష్ నాయక్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పుకున్న సమస్యల పై సర్క్యులర్ లు జారీ చేయనందున స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బై కాట్ చేశాం




రామగుండం సెప్టెంబర్ 13,( నిజం న్యూస్) యాజామాన్యాన్ని, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న సర్కార్ సంఘం. కార్మికుల అండతో పోరాటాలు చేసి ఎన్నో హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసిది. కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ సమావేశాల్లో ఎఐటియుసి పాల్గొనదు. సమస్యల పరిష్కారం లో యాజమాన్యం మొండికేస్తే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె కు పిలుపు నిస్తాం.ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్.సింగరేణిలో.. యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయలేదని, వాటిని పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొనబోమని శుక్రవారం హైదరాబాద్ లో యాజమాన్యం ఏర్పాటు చేసిన, స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం కు లేఖ రాయడం జరిగిందని, దాని పై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి,ఒక సారి సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ, తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో.. ఏఐటియుసి నాయకులు గుర్రం ప్రభుదాస్,దాసరి శ్రీనివాస్,అటికేటి రాజు,బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఏవిఎస్ ప్రకాశ్,నేరెళ్ళ సదయ్య,సమ్మి రెడ్డి, చెప్యాల మహేందర్ రావు,ఎర్రగొల్ల చేరాలు,ఆర్ రాజేశ్వరరావు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు భద్రత లేక ఇబ్బందులు

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ**



ఏటూరు నాగారం సెప్టెంబర్ 13(నిజం న్యూస్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా అనేక సమస్యలు ఉన్నాయి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూహాస్టల్లో పాఠశాలలు ప్రారంభమై తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కూడా ఇక్కడున్న వార్డెన్ గారు ఏం చేస్తున్నారు హాస్టల్ గదుల్లో చెత్తాచెదార్థం వంటి ఉన్నాయి హాస్టల్ అంతా పచ్చని పాకురుతో ప్రహరీ గోడ కూలిపోయే పరిస్థితి ఉంది గర్ల్స్ హాస్టల్ ఏ విధంగా దర్భాగమైన స్థితి ఉంది మరి ఏం చేస్తున్నారు అదేవిధంగా విద్యార్థులకు వంట వండడానికి వర్కర్స్ ఉన్నారో లేరో వాచ్మెన్ లేనటువంటి పరిస్థితి ఉంది హాస్టల్ చుట్టూరు గడ్డితో పాకురుతో ఉంది విద్యార్థులకు పడుకోవడానికి బెడ్లు కూడా లేనటువంటి పరిస్థితి ఉంది వర్కర్స్ వచ్చి విద్యార్థులకు భోజనం పెట్టి వెళ్తున్నారు మరి ఆ భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారో లేరు విద్యార్థులకు హాస్టల్లో భద్రతకు వార్డెన్ లేరు వర్కర్స్ లేరు విద్యార్థులకు భద్రత లేక భయం ఆందోళనకు గురి అయ్యే పరిస్థితి ఉందని అదేవిధంగా హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేక విష పురుగులు పాము ,తేళ్లు, హాస్టల్లోనికి వచ్చే అవకాశం ఉందని దోమలు కుట్టే పరిస్థితి ఉంది జ్వరాలు డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్ , విష జ్వరాలు కూడా విద్యార్థులకు సోకే పరిస్థితి ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ హాస్టల్ పై తగ్గిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో తల్లిదండ్రులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు సాయి, మండల నాయకులు సంతోష్,వంశీ,సాయిచరణ్ ,

# గొల్ల బుద్దారం హాస్టల్ విద్యార్థికి విద్యుత్ షాక్

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 13: భూపాలపల్లి మండలం, గొల్లబుద్ధారం ఎస్టీ హాస్టల్ లో శనివారం హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో ఇద్దరు విద్యార్థులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. హాస్టల్లో వార్డెన్ విద్యార్థులను చెట్టు ఎక్కి కొమ్మలు కొట్టాలని చెప్పగా వారు కొమ్మలు కొడుతుండగా ఇద్దరి విద్యార్థులు విద్యుత్ షాక్ కు గురయ్యారు. ఈ ప్రమాదంలో 9వ తరగతి చదువుతున్న రాజేందర్అనే విద్యార్థికి గాయమైంది. కాగా బాలుడిని జిల్లా కేంద్రంలోని ప్రధాన అస్పత్రికి (వంద పడకలు) ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వల్ప గాయాలపాలైన మరో విద్యార్థిని హాస్టల్లోనే ఉంచారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వార్డెన్ విద్యార్థులతో ఇలాంటి



ప్రమాదకరమైన పనులు చేయించడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి


**- డాక్టర్. రాజేందర్ రెడ్డి**



తొర్రూరు సెప్టెంబర్ 13(నిజం చెప్పుతాం)సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ లక్ష్మీనరసింహారావులు అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం రాత్రి స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఫీల్డ్, గిఫ్ట్, పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు మన జీవితంలో వెలుగులు నింపే దీపస్తంభం లాంటివారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి గురువులకు ఉందన్నారు.గురు దేవో భవ అని మన సంస్కృతి చెబుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జిఎల్టి కోఆర్డినేటర్ శారద, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, రీజినల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,తమ్మి రమేష్, రమణారెడ్డి, పెరుమాండ్ల రమేష్, డాక్టర్ యాదగిరి రెడ్డి, తమ్మెర వీరభద్ర రావు, మాదారపు వేణుగోపాల్, డాక్టర్ సునీల్, మచ్చ సురేష్, మచ్చ సోమయ్య, నగేష్, చక్రపాణి, సుధాకర్, వేముల రమేష్ ,కిన్నెర పాండు, మున్నూరు కోటయ్య, ఎడ్ల వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి పరక్కాలో..ఐ ఎన్ టి యు సి ఘనవిజయం

రామగుండం సెప్టెంబర్ 13, (నిజ%శీ% న్యూస్)ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో..ఎన్ టి పి సి పరక్కాలో..ఐ ఎన్ టి యూ సీ విజయం సాధించింది.ఎన్ టి పి సి పరక్క లో శుక్రవారం జరిగిన వెరిఫికేషన్ ఎలక్షన్ లో ఐ ఎన్ టి యు సి ఘనవిజయం సాదించింది.సోల్ బార్గనింగ్ 62.5 శాతం ఓట్లు సాధించి, విజయం సాదించారు. మొత్తం ఓట్లు 178 కాగా..176 ఓట్లు పోలు అయ్యాయి.అందులో110 ఓట్లు



రాగా, సిఐటియు 65 ఓట్లు లభించాయి.దాంతో ఐ ఎన్ టి యు సి 45 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది.బాబర్ సలీం పాషా నేతృత్వంలో.. ఐఎన్టియుసి విజయం సాధించడం పట్ల బాబరు సలీం పాషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ్ర వెంకటేష్, అంతర్గాం గోపి,మాదాసు రవీందర్,బూపెల్లి మల్లేష్ లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# కారోబార్ యూనియన్ అధ్యక్షుడుగా ఎరుకల స్వామి గౌడ్

తుర్కపల్లి,సెప్టెంబర్ 13(నిజం చెపుతాం) తుర్కపల్లి మండల కారోబార్ యూనియన్ నూతన కమిటీ శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుని గా ఎరుకల స్వామి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మి నర్సింహా, ప్రధాన కార్యదర్శి గా ధనవత్ మల్లేష్, సహాయ కార్యదర్శి గా నల్ల కరుణాకర్, కోశాధికారిగా తూటి గణేష్,సహాయ కార్యదర్శిలు ఇటికల కృష్ణ, తుడుం సురేష్, ఉపాధ్యక్షులు గా మాధవత్ భాచ్య, గుగులోతు శంకర్, కన్వీనర్ గా ఇటికల సుశీల, కో కన్వీనర్లుగా నల్ల సత్తమ్మ, లకావత్ బుజ్జి, నగరం మంగ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ మాట్లాడుతూ నా పైన ఎంతో నమ్మకం తో అధ్యక్షుడు గా ఎన్నుకుందుకు వారందికి



ధన్యవాదములు తెలుపుతూ.. ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటూ తన పదవికి తాగు న్యాయం చేస్తాను అని తెలిపారు.

# వికాస్ పాఠశాలలో ఫ్లవర్స్ డే వేడుకలు

తొర్రూరు సెప్టెంబర్ 13(నిజం చెప్పుతాం) తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శనివారం ఫ్లవర్స్ డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల,రంగురంగుల పూలను తీసుకొని వచ్చి వాటిని అలంకరించి వాటి పేర్లను తెలుసుకొని, ఆ పూల యొక్క అందాన్ని ఆలంకరించారు. అనంతరం వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఫ్లవర్స్ డే వల్ల విద్యార్థులకు ఆహ్లాదంతో పాటు విద్య కూడా అందుతుందని, పూలు మన జీవన విధానంలో భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెవి రెడ్డి, ప్రిన్సిపల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆదివాసీ హక్కులకు రక్షణ ఏది - తుడుం దెబ్బ నాయకుల డిమాండ్

కొత్తగూడ మండల రిపోర్టర్ నిజం న్యూస్ కొత్తగూడ: ఆదివాసీలకు, ఆదివాసీ హక్కులకు నిరంతర రక్షణ కల్పించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ %ఆ% ఆదివాసీ ఉద్యోగుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు.కొత్తగూడ మండల కేంద్రంలోని కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ మానవ హక్కుల కౌన్సిల్ సూచనల మేరకు %ఖచీ% 2007లో 61/295 తీర్మానం ఆమోదించి, సెప్టెంబర్ 13న ప్రపంచ ఆదివాసీ హక్కుల దినంగా ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాదు, ఆగస్టు 09ను ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా కూడా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన విషయాన్ని వారు వివరించారు. ఈ డిక్లరేషన్ ఆదివాసీల వ్యక్తిగత, సామూహిక హక్కులు, వారి భాషలు, భూములు, సాంస్కృతిక సంప్రదాయాల రక్షణ కోసం రూపొందించబడిందని పేర్కొన్నారు.ఆదివాసీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న 1/59, 1/70, %బు=% (భూ బదలాయింపు నిషేధ చట్టం), పేసా చట్టం 1996, %=ాఖీ=% 2006 వంటి చట్టాలకు బలమైన రక్షణ అవసరమని, ఆదివాసీలు



స్వేచ్ఛగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు సువర్ణ పాక వెంకట రత్నం, కుంజ నర్సింహా రావు, ఈసం నాగేశ్వర్ రావు, మోకాళ్ళ శివ, కల్తీ నరేష్ (ఆదివాసీ సేన), పూనేం సందీప్ దొర, మల్లెల సారయ్య, ఆదివాసీ ఉద్యోగుల సంఘ నాయకులు చుంచ రామకృష్ణ, గుమ్మడి లక్ష్మీ నారాయణ, చుంచ సారయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టి మండల అధ్యక్షులుగా సధాకర్ మాదిగ

తొర్రూరు సెప్టెంబర్ 13 (నిజం చెప్పుతాం)మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ (ఎమ్మార్పీఎస్ టి) తొర్రూరు మండల అధ్యక్షులుగా మండలంలోని కర్కాల గ్రామానికి చెందిన సంకినేని సధాకర్ మాదిగ నియమితులయ్యారు. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎడ్ల ఉపేందర్ మాదిగ నియమించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి



చేస్తానని,నాపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 22 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే మాదిగల కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెరిపోతుల విల్సన్ మాదిగ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య మాదిగ, వరంగల్ జిల్లా అధ్యక్షులు దా సారయ్య సారన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన కాంగ్రెస్ నేత కుమారుడిని పరామర్శించిన నాయకులు

ఆలేరు సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ క్రాంతి నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు వల్లెపు ఉపులయ్య చిన్న కుమారుడు వల్లెపు క్రాంతి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మోకాలి సర్జరీ జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కలిగించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏ.ఏజాస్,బహదూర్ పేట కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్,కౌన్సిలర్ అభ్యర్థులు అంగిడి ఆంజనేయులు,మల్లెల శ్రీకాంత్,వార్డ్ ఇంచార్జ్ కాసుల భాస్కర్,జెట్ట సిద్దులు,వట్టిపల్లి లక్ష్మణ్,యూత్ అధ్యక్షుడు పర్వ



నరేష్,ఎం.ఎస్.యు.ఐ పట్టణ అధ్యక్షుడు ఊత పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల దంపతులు నేటి యువతకు ఆదర్శం

ఆలేరు సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) భూమి,భుక్తి,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి దంపతులు నేటి యువతకు ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు.శనివారం కొలనుపాక గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆరుట్ల దంపతుల స్తూపాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడి పేదలకు భూమి పంపిణీ చేసిన ఘనత ఆరుట్ల దంపతులకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి



పున్నబోయిన రవి,నాయకులు పోతు ప్రవీణ్, ఆంజనేయులు, గ్యార బిక్షపతి,మల్లయ్య,రాములు,మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య,రాజయ్య,నరసింహులు పాల్గొన్నారు.

# బాలికలకు,మహిళకు రక్షణగా షీ టీం పని చేస్తుంది






## - చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ ప్రభు చరణ్

చౌటుప్పల్ సెప్టెంబర్13 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వివిఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం షీ టీం ఆధ్వర్యంలో ట్రినిటీ స్కూల్ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ హాజరై,మాట్లాడుతూ... బాలికలకు రక్షణగా షీ టీం పని చేస్తుందని,మీకు ఎవరైనా ర్యాగింగ్ మరియు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా తెలిపారు.మీకు ఏమైనా సమస్యలు ఉన్నా ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలి.మీ తల్లిదండ్రుల వలన సమస్య పరిష్కారం కాకుంటే స్కూల్ టీచర్ కు తెలియజేయాలి.అలాంటి సమయాలలో కూడా సమస్యకు పరిష్కారం కాకుంటే షీ టీంకు తెలియాలని తెలిపారు.షీ టీం ఎల్లప్పుడూ బాలికలకు మరియు మహిళల కు రక్షణ కవచంగా ఉంటుందని అన్నారు.బాలికలకు సమాజంలో ఉండే సమస్యలపై అవగాహన తెలియజేశారు.అలాగే బాలికలు ధైర్యంగా సమాజంలో మెలగాలని,విద్యార్థులు సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని,తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని వివరించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ..బాలికలు చదువుకునే విద్యార్థులు విద్యార్థి దశలో విద్యను ఒక తపస్సు లాగా చదివి ఉన్నత పౌరులుగా ఎదిగి తమ తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను పెంపొందించాలని,అలాగే సమాజంలో ఉన్నత పౌరులుగా సమాజానికి సేవ తోడ్పాటు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్ మరియు ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు శివరాణి,శివాని,శ్రీదేవి, అవనిజ,అలివేలు,సౌజన్య, సంధ్యారాణి,ఇందు శ్రీ,నోవా శ్రీ,వెంకటేష్,నరేష్,బిందు తదితరులు

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్:13 (నిజం చెపుతాం):భూదాన్ పోచంపల్లి మండలం దర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజిలి సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రు.75 వేల చెక్కును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం అందజేశారు.



# చప్పిడివారి సావరంలో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 13..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం చప్పిడి వారి సావరంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పట్టణానికి చెందిన భక్తులతో పాటు సమీప గ్రామాల భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. పట్టణానికి చెందిన రంగా యూత్ ఆధ్వర్యంలో ప్రతి వినాయక చవితికి ఈ భారీ అన్న సమారాధన నిర్వహించడం పట్ల పట్టణ ప్రముఖులు కమిటీ సభ్యులను అభినందించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వివిధ రకాల ఐటమ్స్ తో



రుచికరమైన భోజన ప్రసాదాన్ని వడ్డించడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# మారెళ్ళ మహేంద్ర నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 13..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మండలం కొత్తూరు టీడ్కో అపార్ట్‌మెంట్స్‌లో మారెళ్ళ మహేంద్ర నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా కపిలేశ్వరపురం ఎల్.వి ప్రసాద్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ కొండలరావు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, చికిత్స సూచనలు అందించారు. కొంతమంది రోగులను వైద్య సేవల కోసం ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ... మారెళ్ళ మహేంద్ర నాయుడు స్మారకార్థం జరుగుతున్న



ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, కపిలేశ్వరపురం ఎల్.వి ప్రసాద్ నేత్రాలయం డాక్టర్ కొండలరావు గారు తన టీమ్‌తో కలిసి నిరంతరం ఉచిత సేవలు అందించడం ప్రశంసనీయం అన్నారు. నిర్వాహకులు మారెళ్ళ రజనీ మాట్లాడుతూ...తన కుమారుడు మహేంద్ర నాయుడు సాధారణ ప్రజల కోసం చూపిన సేవాస్ఫూర్తి గుర్తుగా, ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పలువురు స్థానికులు మహేంద్ర నాయుడు స్నేహితులు రామ్ సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఎమ్మెల్యే నల్లమిల్లికి అభినందనల వెల్లువ



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 13..నిజం చెపుతాం న్యూస్..జీఎస్టి రాష్ట్ర ప్రచారకమిటీ కో -కన్వీనర్ గా అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేకి నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అనపర్తి మండలం రామవరంలోని ఆయన స్వగృహంలో నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త రావడా నాగు, సింగంపల్లి సొసైటీ చైర్మన్ యానాల కొండయ్య, బిక్కవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఇందల వీరబాబు,వేంద్ర జనసేన పార్టీ నాయకుడు ఆచంట వీరశంకర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్యేను ఆత్మీయంగా శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అనపర్తి అభివృద్ధి ప్రధాతగా ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రత్యేక స్థానం దక్కించుకున్నారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని కీలక బాధ్యతలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిసిసి బ్యాంకును లాభాల్లోకి తీసుకురావాలి





**- మంత్రి మనోహర్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 13: -జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) వల్ల ఎంతోమంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రస్తుతం అది నష్టాలు బాటలో ఉందని దానిని లాభాల్లో తీసుకొచ్చేలా కృషి చేయాలని బ్యాంక్ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు)కి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శనివారం మనోహర్ బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ బ్యాంకు చాలా నష్టాల్లో ఉందని దానిని లాభాల్లో తీసుకొచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలని మనోహర్ సూచించారు. సహకార రంగంలో ఎంతో అనుభవం ఉన్న బాబుకు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టామని చెప్పారు. బ్యాంకుకు లాభాల్లోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని బాబుకు సూచించారు. బ్యాంక్ అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయి సహకారం అందించి లాభాల బాటలో పట్టించేలా కృషి చేస్తానని చెప్పారు. బ్యాంక్ అభివృద్ధికి ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సహాయ సహకారాలు తీసుకుంటూ బ్యాంకును లాభాల బాటలో తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, జనసేన నాయకులు వేగుళ్ల లీలా కృష్ణ, తుమ్మలపల్లి రమేష్, వరుపుల తమ్మయ్య బాబు, సంగిశెట్టి అశోక్, తలాటం సత్య, మర్రెడ్డి శ్రీనివాస్, చల్లా లక్ష్మీ, బ్యాంక్ డిజిఎం ఎం శ్రీధర్ చౌదరి, బ్యాంకు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# వాణిజ్య విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రత్నాజీరావు ఎంపిక...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం ప్రతినిధి సెప్టెంబర్ 13:- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది రత్నాజీ రావు పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో రత్నాజీ మీడియాతో మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీలో కార్యకర్తగా చేరిన తనకు అనేక పదవులు లభించి ప్రస్తుతం రాష్ట్ర స్థాయి పదవి లభించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనకి అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా తాము ఎప్పుడూ ప్రజల సమస్యలు పరిష్కారంలో ముందు ఉంటామని ఈ సందర్భంగా రత్నాజీరావు తెలిపారు.

# యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు.

**-బీజేపీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు.**



బయ్యారం:సెప్టెంబర్.13.(నిజం చెపుతాం)మండలంలో యూరియా కొరతతో రైతులు గోసపడుతున్నారని బీజేపీ పార్టీ మండల నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులు యూరియా కోసం బారులు తీరటం విడ్డూరంగా ఉందని,రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు.రేవంత్ సర్కార్ పై రైతులు తీవ్రంగా అసంతృప్తితో ఉన్నారని,రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీనీ ఆదరించాలని ప్రజల పక్షాన,సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా బీజేపీ సిద్ధంగా ఉందని అన్నారు.

# తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లకు చివరి అవకాశం

తొర్రూరు సెప్టెంబర్ 13 (నిజం చెప్పుతాం)తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లకు అర్హులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15,16 తేదీలలో విద్యార్థులు తమ ధ్రువీకరణ ఒరిజినల్ మరియు జిరాక్స్ ప్రతులతో కళాశాలలో సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లకు స్థానిక, స్థానికేతర విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

# స్థానిక మహిళలతో నిర్వహించిన గాజుల వేడుక..





రామగుండం సెప్టెంబర్ 13, (నిజం న్యూస్)ముఖ్యఅతిథిగా..మనాలి ఠాగూర్రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,7 వ డివిజన్ గంగానగర్ ప్రాంతంలో స్థానిక మహిళలు ఎంతో ఆనందంగా నిర్వహించిన,గాజుల వేడుక కార్యక్రమంలో.. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. మహిళలతో కలిసి పండుగ వాతావరణంలో.. భాగస్వామ్యమై,గాజులు తొడగడం ద్వారా,వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఐక్యత, సాంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతను అభినందించిన మనాలి ఠాకూర్ మహిళల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ..అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అలాగే గంగానగర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు వివరించి, మరింత బలంగా వాటిని వినియోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో..పాల్గొన్న మహిళలు మనాలి ఠాకూర్ ని ఘనంగా సన్మానించి, తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# సొంత ఖర్చు తో పేదోళ్ల విద్య కు పెద్దపీట వేస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**- ఓ వైపు రెసిడెన్షియల్ పాఠశాలల్లో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పిస్తూ**
**- మరోవైపు ప్రభుత్వ బడుల్లో నూతన డెస్క్ బెంచీల ఏర్పాటు**
**- కొత్త బెంచీలపై కూర్చుని మురిసిపోతూ పాఠాలు వింటున్న విద్యార్థులు**

మునుగోడు సెప్టెంబర్ 13 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు స్వయంగా తెలుసుకోవడానికి గ్రామాలలో మార్నింగ్ వాక్ కార్యక్రమం శ్రీకారం చుట్టారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామీణ సమస్యలే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పైన విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి తెలుసుకునేవారు.నెలన్నర క్రితం మునుగోడు మండలం పలివెల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి బెంచీలు సరిగా లేవని విద్యార్థులు రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు త్వరలోనే కొత్త బెంచీలు ఏర్పాటు చేస్తానని ఆ నిమిషమే హామీ ఇచ్చారు.విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత ఖర్చు ( 7 లక్షల రూపాయల వ్యయం ) తో పలివెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు సరిపడా 110 బెంచీలను ప్రత్యేకంగా తయారు చేయించి పాఠశాలలకు ఇచ్చారు.కార్పొరేట్ పాఠశాలలో ఏ విధమైన డెస్క్ బెంచీలు ఉంటాయో వాటికి ఏ మాత్రం తీసిపోకుండా నాణ్యతలో రాజీ పడకుండా ప్రతి తరగతి గదికి డెస్క్ బెంచీలు అందచేశారు.గతంలో తమ పాఠ్యపుస్తకాలను ఎక్కడపడితే అక్కడ వేయాల్సి వచ్చేదని డెస్క్ బెంచీలు ఎమ్మెల్యే ఇచ్చిన తర్వాత కూర్చున్న ప్లేస్ లోనే పాఠ్యపుస్తకాలను కూడా దాచుకునేలా బెంచిలు ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు మురిసిపోతున్నారు. విద్యార్థిని విద్యార్థులు కొత్తగా ఏర్పాటు చేసిన డెస్క్ బెంచ్ లపై క్రమశిక్షణతో కూర్చొని శ్రద్ధతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ సంతోషపడుతున్నారు.రాజగోపాల్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న తీరును చూసి గ్రామస్తులు కృతజ్ఞతలు చెబుతున్నారు...




# ట్రిపుల్ ఆర్ భూ బాధితులకు అండగా ఉంటాం





**- దివిస్ కంపెనీ కోసమే అలైన్మెంట్ ను మార్చారు**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

చౌటుప్పల్,సెప్టెంబర్13 (నిజం చెపుతాం): రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం రైతులను ఒప్పించకుండా భూములను బలవంతంగా లాక్కుంటామంటే చూస్తూ ఊరుకునేది లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.శనివారం చౌటుప్పల్ లోని ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్ లక్కారంలో జరిగిన బాధిత రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓ ఆర్ ఆర్ రింగు రోడ్డుకు అన్ని ప్రాంతాల్లో సమాన దూరంలో ఏర్పాటు చేయాల్సిన త్రిబుల్ ఆర్ ను ఒక్కో ప్రాంతంలో ఒక్కో తిరుగా అలైన్మెంట్ చేయడం ఏంటని,చౌటుప్పల్ పరిసర ప్రాంతానికి ఉత్తర దక్షిణ భాగంలో 28 కిలోమీటర్ల దూరం తగ్గించి అలైన్మెంట్ క్రాసింగ్ చేశారని,బడా పారిశ్రామిక వేత్తల కంపెనీల మేలు కోసం అలైన్మెంట్ క్రాసింగ్ చేశారని మిగతా ప్రాంతాల్లో 40,50 కిలోమీటర్ల తీసుకొని చౌటుప్పల్ లో 28 కిలోమీటర్లు మాత్రమే తీసుకోవడంలో ఆంతర్యం ఏంటని,దివిస్ కంపెనీ ని కాపాడడం కోసమే అలైన్మెంట్ మార్పులు చేశారని అన్నారు.పేద రైతులు తాము తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములు కోల్పోయే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.పెద్దల భూములు కాపాడడం కోసం పేదల భూములు కోల్పోయేలా మోసపూరితంగా వ్యవహరిస్తే సహించబోమని అలైన్మెంట్ క్రాసింగ్ పై పునరాలోచన చేయాలని,భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయని యెడల తమ పార్టీ రైతులందరిని కలుపుకొని ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని హెచ్చరించారుఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా ప్రాజెక్టు రూపకల్పన చేసినప్పుడు భూసేకరణ అనేది రైతులకు నష్టం జరగకుండా ఉండాలని, దివిస్ కంపెనీ మేలు కోసం పేదలను ఇబ్బందులు గురి చేయవద్దని,భూములు కోల్పోతున్నటువంటి రైతులకు భూమికి భూమి ఇవ్వాలని,భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువను చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు చింతల దామోదర్ రెడ్డి,పల్లె శేఖర్ రెడ్డి,బూరుగు కృష్ణారెడ్డి, బచ్చనగొని గాలయ్య,కురుమిద్ద శ్రీనివాస్ దోనూరి నర్సిరెడ్డి,నడికుడి అంజయ్య,పగిళ్ల మోహన్ రెడ్డి,బోరెం ప్రకాశ్ రెడ్డి,సురుకంటి శ్రీనివాస్ రెడ్డి,పల్లె పుష్ప రెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి,మునగాల రమణారెడ్డి,గాజుల భగత్,కొండూరు వెంకటేష్ ఉడుత రామలింగం,పల్లె మధు,మల్లేష్,టంగుటూరి రాములు,దాసరి అంజయ్య,నీళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

జడ్చర్ల సెప్టెంబర్ 13, (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన క్రాంతి కిరణ్ ని రాష్ట్ర బిజెపి కార్యాలయంలోసన్మానించిన మహబూబ్నగర్ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కొంగలి శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు



# రేవంత్ ప్రజాపాలన చూసి కాంగ్రెస్ లో చేరికలు

**-కుస్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ లో చేరిక**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం)రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజాపాలనను చూసి ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నర్సాపూర్ (జి) మండలం కుస్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నేత మార్వాడి గణేష్ పటేల్ ఆధ్వర్యంలో 50 మంది నాయకులు శుక్రవారం కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధానాన్ని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను ప్రభుత్వం అమలు



చేయనుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, ఉమా మహేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ కుస్లీ మాజీ ఎంపీటీసీ భోజన్న, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# మూవీ పోస్టర్ ను విడుదల చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 13(నిజం చెపుతాం )టీజర్ లాంచ్ కి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానం అందజేసిన నటుడు రౌడీ సింగర్ నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ నటుడు రౌడీ సింగర్ నటిస్తున్న రంజిత్ కేర్ ఆఫ్ వెంకటాపురం సినిమా పోస్టర్ ను ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నెరడిగొండ మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈనెల 15వ తేదీన నిర్మల్ జిల్లా కేంద్రంలోని %=ఖ% ఫంక్షన్ హాలులో జరగబోయే టీజర్ లాంచ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే అనిల్ జాదవవ్ ని నటుడు రౌడీ సింగర్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్ ఉన్నారు



# బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిన ఓపి సేవలు

నేరడిగొండ సెప్టెంబర్ 13(నిజం చెపుతాం )బోథ్ :-తమపై దాడి జరిగిందంటూ విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నారు వైద్య సిబ్బంది.. ఆసుపత్రి సూపరిడెంట్ డా.రవి కథనం ప్రకారం నిన్న రాత్రి పురుగుల మందు తాగిన ఓ మహిళను ఆసుపత్రికి తీసుకొచ్చారు బంధువులు..చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమించడంతో ఆదిలాబాద్ రిమ్స్ కు రెఫర్ చేశారు. అయితే రిమ్స్ కు ఎందుకు రెఫర్ చేస్తున్నారని, ఇక్కడే వైద్యం అందించాలని రోగి బంధువులు గొడవ చేసి వైద్య సిబ్బంది పై భౌతిక దాడికి పాల్పడ్డారని తెలిపారు డా.రవి.. రాత్రులు విధులు చేసే తమకు రక్షణ లేకుండా పోయిందని, దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి వెంటనే



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్నారు వైద్య సిబ్బంది..

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీ-షర్ట్స్ పంపిణీ





**-తన సొంత నిధులతో విద్యార్థులందరికీ టీ-షర్ట్స్ అందజేసిన ఉపాధ్యాయుడు విలాస్.**

లోకేశ్వరం,సెప్టెంబర్ 13( నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని బామ్ని కె ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అరుణ సి ఆర్ పి ప్రవళిక తో కలిసి టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు విలాస్ తన సొంత నిధులతో విద్యార్థులందరికీ టీ-షర్ట్స్ అందజేశారు. ప్రైవేట్ పాఠశాల కు ఏ మాత్రం తగ్గకుండా విద్యార్థులకు టై, బేల్ట్, ఐడి కార్డ్, టి- షర్ట్స్ ఉపాధ్యాయుని తమ నిధులతో సమకూర్చడంపై కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మరియు పి ఆర్ పి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్కూలు ఆవరణలో సేంద్రియ ఎరువులతో తాజా, స్వచ్ఛమైన ఆకుకూరలు, కూరగాయలు పండించే తోటను సందర్శించారు. కాంప్లెక్స్ హెచ్ఎం అరుణ మాట్లాడుతూ ఈ స్వచ్ఛమైన వాతావరణంలో చదువుతో పాటు విద్యార్థులకు మంచి భోజనం దొరుకుతుందని అన్నారు.

# బీజేపీ పార్టీ మండల సేవ పక్షం కార్యశాల సమావేశం



బీజేపీ పార్టీ మండల సేవ పక్షం కార్యశాల సమావేశం లోకేశ్వరం, సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) భారతీయ జనతా మార్గదర్శకత్వంలో సేవాపక్షం కార్యక్రమం యొక్క మండల కార్యాశాలను మండల అధ్యక్షుడు బొడికే సాయన్న అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నిర్దేశించిన ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు కేశెట్టి అశోక్ పాల్గొని ఈనెల 17వ తారీకు రోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క జన్మదిన పురస్కరించుకొని మరియు తెలంగాణ విమోచన దినం సందర్భంగా అక్టోబర్ రెండు వరకు అనగా గాంధీ జయంతి వరకు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. నరేంద్ర మోడీ జన్మదినం రోజున రక్త దాన శిభిరం.... నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రాలలో ఈ నెల 17 న యువకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో రక్త దాన శిబిరాలలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయవలసిందిగా పిలుపు ఇవ్వడం జరిగింది. పండిత్ దీన్ ధ్యాల్ ఉపాధ్యాయ జయంతి రోజున మొక్కలు నాటడం... ఈ నెల 25వ తారీకు భారతీయ జనతా పార్టీ సిద్ధాంత రూపకర్త పూర్వ భారతీయ జనసంఘం నాయకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని ప్రతి పోలింగ్ బూతులలో కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటాలని మండల ఈ కార్యక్రమం ఇన్చార్జి నల్ల రమేష్ జిల్లా కార్యదర్శి వివరించడం జరిగింది. మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి రోజున...అక్టోబర్ రెండవ తారీకు రోజు జాతిపిత మహాత్మా గాంధీ జయంతితో పాటు జై జవాన్ జై కిసాన్ భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి యొక్క జయంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని సీనియర్ నాయకులు మెండే శ్రీధర్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షులు చిన్నారావు చెప్పడం జరిగింది. సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా జిల్లా కేంద్రంలో విమోచన దినంపై మేధావులతో చర్చ మరియు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంపీ గారి అధ్యక్షతన మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ %ఄ% వికసిత్ భారత్ అభివృద్ధి కార్యక్రమాలపై చిత్రలేఖనం మరియు మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ తెలియజేయడం జరిగింది. తదనంతరం లోకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన మెండే రవితేజకు ఇటీవల ఎంసెట్లో మంచి ర్యాంకు పొందినందుకు గాను మరియు ఇదే మండల కేంద్రానికి చెందిన కొండాపురం రోహిత్ భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ సైన్యాధికారిగా నూతనంగా ఎన్నికైనందున నాయకులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమం ఇన్చార్జీలు జిల్లా కార్యదర్శి నల్ల రమేష్ మరియు మండల ప్రధాన కార్యదర్శి ఓడ్నాల మురళి మండల మాజీ అధ్యక్షుడు మరియు ఎంపీటీసీ జయ సాగర్ రావు మండల మాజీ ప్రధాన కార్యదర్శి మోడీ సాయినాథ్ పటేల్ మాజీ సర్పంచులు శంకర్ గౌడ్ భాస్కర్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోడికే ప్రవీణ్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సరస్వతి మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు అనసూయ యువమోర్చా నాయకులు సాయి తేజ గౌడ్ దేవేందర్ మరియు నాయకులు చరణ్ వికాస్ సంతోష్ పటేల్ ధర్మోర అధ్యక్షులు అనిల్ పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండ మండలంలో మరో తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

నేరడిగొండ సెప్టెంబర్ 13(నిజం చెపుతాం) కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నేరడిగొండ మండలంలోని బుద్ధికొండ తాజా మాజీ సర్పంచ్ ముజ్జిగ గంగామణి స్వామి గారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆడే గజేందర్ ఆహ్వానించారు ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గంగమని స్వామి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు సర్పంచుగా పనిచేసిన ఒక డబుల్ బెడ్రూం ఇళ్లు గాని ఇప్పియ్య లేకపోయాను, బిఆర్ఎస్ పాలనలో బాకీలు అయినం తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయలేకపోయాం. నేను బిఆర్ఎస్ సర్పంచ్ అయిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ఆడే గజేందర్ నాకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి మరియు మా గ్రామానికి నిధులు , ఇళు ్ళ మంజూరు చేస్తూ ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం పాలన చూసి, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పతకాలకు ఆకర్షితులై బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నాయకత్వంలో మా గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు మరియు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, పార్టీలో చేరిన వారికి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, ఆత్మ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, కళ్లెం నారాయణరెడ్డి, మంగళి లక్ష్మణ్, ఏలేటి లక్ష్మారెడ్డి, ఏలేటి మోహన్ రెడ్డి,గొల్ల నారాయణ,లక్ష్మీ నారాయణ గౌడ్, ఏనుగు రమేష్ రెడ్డి, ఏ. లక్ష్మారెడ్డి, పెదరెడ్డి, అంజయ్య, బొజ్జ సాయన్న, కురుమే మహేందర్, సద్దాం, తదితరులున్నారు.



# కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

**- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం)కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా



ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు.అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు నరసింహ రెడ్డి మృతి చెందడం బాధాకరం, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి

**- ఆడే గజేందర్**

ఇచ్చోడ సెప్టెంబర్ 13,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఏనుగు కృష్ణారెడ్డి కుమారుడు నరసింహ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శనివారం వారి ఇంటికెళ్ళి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు తెలిపారు. ఆయన వెంట ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్, సీనియర్ నాయకులు ఇచ్చోడ పాక్స్ వైస్ చైర్మన్ బద్దం పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ మైనారిటీ ఛైర్మన్ ముస్తఫా, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొత్తూరి లక్ష్మణ్ ,మండల వర్కింగ్



ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ జాహిద్ మోహియుద్దీన్, కుర్మే మహేందర్, సీనియర్ నాయకులు మహబూబ్, హుస్సేన్, సాదిక్, బొజ్జా సాయన్న, విఠల్, దేవన్న, రమేష్, గణేష్, యండి సద్దాం, సయ్యద్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు స్వీకరించినఎస్.సి. కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) కామారెడ్డి జిల్లాలో ఎస్.సి. కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. దయానంద్ బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారి ( డి ఎస్ సి డి ఓ)గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. దయానంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ, షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు



తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉ ద్యోగులు, తదితరులు ఉన్నారు.

# గుబ్బా తండాలో హెల్త్ క్యాంప్

ఇచ్చోడ సెప్టెంబర్ 13,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని శనివారం గుబ్బ గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా రక్తపోటు బిపి,మధుమేహం,షుగర్, వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది మరియు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళు ్ల,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో



దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పవార్ రవీందర్ ఎస్ యు ఓ రాథోడ్ కైలాష్, రాజ్ కిరణ్,సుభాష్ అసిస్టెంట్, వసంత్ సుభాష్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుప్టి ప్రాజెక్ట్ ఎఫెక్ట్ ముంపు గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

నేరడిగొండ సెప్టెంబర్ 13(నిజం చెపుతాం ) నేరడిగొండ మండలం లోని కుప్టి. కుమారి గాజలి గాంధారి గ్రామాల్లో 80% శాతం జనాలు ఇండ్లపై పరీలు కప్పుకొని జీవిస్తున్నారు పురాతన గ్రామలు కావడం వల్ల ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి ప్రాజెక్టు పేరుతో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది ఇల్లు కట్టుకుందాం అంటే మల్లి ఎక్కడ కుప్టి ప్రాజెక్టు ప్రస్తావన వస్తుందోనని ప్రాజెక్టు కాకా ఇండ్లు నిర్మించుకోలేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు ప్రాజెక్టు కావడం పక్కనపెడితే గ్రామాల డెవలప్మెంట్ పూర్తిగా ఆగిపోయింది కావున గుడిసెల్లో పెంకుటిల్లాలో ఉంటున్న కుప్టి. కుమారి. గాజలి. గాంధారి. గ్రామాల ప్రతి ఒక్కకుటుంబానికి ప్రభుత్వం ఇందిరామ్మా ఇండ్లు మంజూరు చేయాలనీ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ఇచ్చోడ సెప్టెంబర్ 13, నిజం చెపుతాం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడ నందు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రరంభమైన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫైనల్ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కలిసి ఈ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు కొత్త విద్యార్థుల్లో ఆశను, ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కళాశాలలో 170 మంది విద్యార్థులు కొత్తగా చేరడం సంతోషకరమని, ఈ విజయవంతమైన కార్యక్రమం నిర్వహణలో అధ్యాపకుల తోడ్పాటు, సమన్వయకర్త సరితా రాణి కృషి, అలాగే విడిసి పాత్ర ఎంతో ఉందని ఆయన అభినందించారు. కళాశాల భవంతి నిర్మాణానికి విడీసీ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ట్రైబల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కిషన్ చౌహాన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మార్చగల మహత్తర శక్తి చదువులోనే ఉ ందని, అందువల్ల పట్టుదలతో చదవాలని సూచించారు. విడీసీ ప్రధాన కార్యదర్శి రేగుంట సురేష్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు.పాటలలో చక్కటి ప్రదర్శన కనబర్చిన ప్రశాంత్, ఉపన్యాసం ,చిత్రలేఖనంలో ప్రతిభ చూపిన కిషన్, సాయి, పావనిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిల్లి నరేష్,



సమన్పల్లి సుదర్శన్, తదితర వి డి సి సభ్యులు, జర్నలిస్టులు ప్రవీణ్ టివి 9 , మేడపట్ల సాయన్న విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి, కొత్తూరి లక్ష్మణ్ బిగ్ టీవీ, షాకీర్ (తెలంగాణ పత్రిక)... వైస్ ప్రిన్సిపాల్, డా.సరస్వతి, డా.మధు డా అనిత, డా మురళి, డా.తిరుపతి, దయాకర్, విజయకుమార్ ప్రభాత్ కుమార్ సుభాష్, బాలకృష్ణ, విజయలక్ష్మి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. సాంస్కృతిక సమన్వయ కర్త టి. నర్సయ్య, సమన్వయం చేశారుభోజనాల అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. జాతీయ గీతంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కష్టకాలంలో అండగా నిలిచిన స్నేహబంధం

**- స్నేహానికన్న మిన్న ఈ లోకాన లేదురా**
**- యాక్సిడెంట్ గురైన క్లాస్ మెంట్ కు తోడైన పదవ తరగతి బ్యాచ్**

నాగారం సెప్టెంబర్ 13. నిజం చెపుతాం మనిషి జీవితంలో స్నేహం అనేది అమూల్యం. దానికి అద్దం పట్టే సంఘటన స్థానికంగా చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పేర బోయిన గూడెం ఎస్కే ఫకీర్ అహమ్మద్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు, చెయ్యి, విరిగి ఆర్థిక ఇబ్బందులో ఉన్నాడని తెలుసుకున్న చిన్ననాటి పదవ తరగతి బ్యాచ్ 2000ు01 వారు 46000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఎస్కే పకీర్ అహమ్మద్ తన స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెట్టి వెంకన్న,



ఈదుల అరుణ్, దర్శనం రమేష్, బానోజు పోతులూరు చారి, సోమాచారి, తదితరులు పాల్గొన్నారు

# చెరువులో అక్రమంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

**- మత్స్య సహకార చైర్మన్ పేర బోయిన వీరయ్య.**

నేరేడుచర్ల, 13/నిజం చెపుతాం న్యూస్: గ్రామ ఊర చెరువుల్లో దొంగతనంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలని నేరేడుచర్ల మత్స్య సహకార సంఘం చైర్మన్ పేర బోయిన వీరయ్య అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరేడుచర్లలో , నరసయ్యగూడెంలో చేపల దొంగలు అక్రమంగా చేపల వేట చేస్తుండడంతో శుక్రవారం నాడు ఐదుగురిని, శనివారం నాడు ముగ్గురిని పట్టుబడి చేసి



పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేశామని, సొసైటీ ఆ దినంలో ఉన్న చెరువుల్లో అనుమతి లేకుండా చేపల వేట చేసిన ఎవరైనా శిక్ష తప్పదని తెలిపారు. లక్షల రూపాయలు వెచ్చించి చెరువులను కాపాడుకుంటుంటే, ఇప్పటికే వరదలు వచ్చి మచ్చ సంతల పోతుంటే చేపల దొంగలతో మరింత నష్టం జరిగే అవకాశం ఏర్పడిందని. అధికారులు వీధిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

# ప్రజా సమస్యలపై పోరాడుతున్న మరబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గోపీ నగర్ కాలనీలో 'మన బస్తి బాట' 3వ రోజు కార్యక్రమం విజయవంతం చేసిన రవి యాదవ్. ప్రజా నాడి తెలిసిన నాయకుడు ప్రజల అవసరాలు తీర్చే నాయకుడు మారబోయిన రవికుమార్ యాదవ్. మానవసేవే మాధవసేవ అనే అడుగుజాడల్లో నడుస్తున్న మారబోయిన రవి యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్లో ప్రజల సమస్యాలను నేరుగా అవగాహన చేసుకున్న రవి యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106 వ డివిజన్ గోపీ నగర్ కాలనీలో ప్రజా సమస్యలపై "మన బస్తి బాట" 3వ రోజు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్–వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే గోపీ నగర్ కాలనీ చేరుకుని, ప్రజల సమస్యాలను నేరుగా విన్నారు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ, ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు: తాగునీటి సరఫరా లోపం, రోడ్లు మరియు సౌకర్యాల, డ్రైనేజీ సమస్యలు వీధి వారీగా, విద్యుత్ స్తంభాలపై దీపాల లోపం, మంజీరా నీటి లోపం అన్ని రుతువుల్లో, అశుభ్రత మరియు దోమల వ్యాధులు, ప్రాథమిక మౌలిక సదుపాయాల కొరత, ప్రజల అవసరాల పట్ల స్థానిక కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యే నిర్లక్ష్యం చూపించడం చాలా బాధాకరం ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను. ఏ సమస్యను అయినా నేను వెనుకాడను. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడం నా ప్రాథమిక విధి. "కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రస్తుత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఉండేది", అని అన్నారు. స్థానికులు మాట్లాడుతూ. మారబోయిన రవి యాదవ్ పట్టుదలకు స్థానికులు సంతోషం వ్యక్తం





చేసారు, కాలనీలు అభివృద్ధి చెందాలన్న రాష్ట్రాలు బాగుపడాలన్న మన దేశానికి మెరుగైన సేవ చేయాలన్న ఇలాంటి యంగ్ లీడర్స్ రావాలి అని అలాగే గోపీ నగర్ కాలనీ అభివృద్ధికి వారి ప్రయత్నాలు ఖచ్చితంగా ఫలితాన్ని ఇస్తాయని నమ్మకం ఉంది అని స్థానికులు సంతోషంతో వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, చారీ, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, ప్రభాకర్ గౌడ్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, సతీష్ గౌడ్, జంగయ్య,స్వామీనాథ్, సోమనాథ,పవన్, శివాజీ, స్వామి, కృష్ణ,శంకర్, బాలరాజు,నర్సింహా, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సురేష్ యాదవ్, దివ్య, నిరూప, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పూల మార్కెట్ లో రక్తదాన శిబిరం...

గండిపేట్, సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం): రక్తదానం చేసి మరో వ్యక్తి ప్రాణాలు కాపాడవచ్చు అని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. గుడిమల్కాపూర్ ఇంద్రారెడ్డి పూల మార్కెట్ లో పూల వ్యాపారుల హోల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రమాదంలో రక్తాన్ని కోల్పోయిన వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. నిత్యం



వ్యాపారాలలో మునిగితేలే వ్యాపారులు సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా సేకరించిన రక్తాన్ని మెహిదీపట్నం వివేకానంద బ్లడ్ సెంటర్ కు అందజేయడం జరుగుతుందని మహిపాల్ రెడ్డి తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు మునీర్, మధు, మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్, జి. గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# స్పిరిట్ మూవీ నిర్మాత నరసమ్మ వెంకటేశ్వర్లు సన్మానించిన శ్రీశైలం యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మరొకసారి తన మానవత్వని చాట్టుకున్నా ఇండియన్ యూత్ కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎలక్టెడ్ వైస్ ప్రెసిడెంట్ మారమోని శ్రీశైలం యాదవ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గా పరిచయమై ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరినో చేరదీస్తూ ఎందరికో ధైర్యమే ఇవ్వడం కాకుండా ఒక పేద రైతు కుటుంబ నికి చెందిన స్పిరిట్ మూవీ నిర్మాత ఐన నరసమ్మ వెంకటేశ్వర్లు తన ఇంటికి పిలిపించుకొని వారు చేసిన సినిమా గురించి ఆ సినిమా కోసం వాళ్ళు పడిన కష్టాలు నష్టాలు తెలుసుకొని వారి కుటుంబానికి అండగా ఉంటామని మీడియాతో మాట్లాడుతూ ఒక చదువు లేని మహిళా తన చిన్న వసులోనే ఒక ఒక కలకని ఆ కల కోసం తన జీవితనే పణంగా పేటి ఆమె కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టుకొని అవి చాలక వారి జీవన ఆధారం ఐన మేకలు గేదెలను కుడా ఆమేసి సినిమా తీసి ఆమె కళని నిరవేర్చుకోని పని మనది ఫలితం ఆ దేవిని దయ అంటుగా ఆత్మ విశ్వాసం కొలిపోకుండా తన సొంత ఊరులోనే ఒక హొటల్ పెట్టుకోని మల్లీ జీవనం



సాగిస్తూ మొత్తం కోటిరూపాయలు పెట్టి జోగిని జీవితాలు ఆధారంగా 8త్ వండర్ అనే బ్యానర్ మీద ఒక చిత్రాన్ని రూపొందించి నెక్స్ట్ మంత్ మూవీని రిలీజ్ చేయాలని చూస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని శ్రీశైలం యాదవ్ గారు అంటూ ఇంకా సినీ వర్గాల నుంచి వీళ్లకు ఇంకా మరింత సపోర్ట్ రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్ లకుఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**- కల్లుగీత సొసైటీలకు 25శాతం వైన్సులు కేటాయించాలి:**
**- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి డిమాండ్**

సోమాజిగూడ, సెప్టెంబరు 13(నిజం చెప్తాం):కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ గౌడ్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం కమిటీ చైర్మన్ బాలగొని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ టి చిరంజీవులు, ఓబిసి బిజెపి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమల్ల ఆనంద్ గౌడ్ ముఖ్యఅతిధులుగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను బేషరతుగా తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత సొసైటీలకు 25 వైన్సులను కేటాయించాలని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును జనగామ జిల్లాకు నామకరణం చేయాలన్నారు. అలాగే తాటిచెట్ల పైనుంచి పడి మరణించిన శాశ్వ వికలాంగులైన వారికి పది లక్షల ఎక్స్ గ్రేషియాను తక్షణమే ఇవ్వాలని –ఇప్పటికే పెండింగులో ఉన్న 13 కోట్ల 95లక్షలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి ఊర్లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కల్లుగీత సొసైటీకి ఇ వ్వాలి, చెట్ల



పెంపకానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. అలాగే 50 సంవత్సరాలు పైబడిన కలుగీత వృత్తిదారులకు ఐదువేల రూపాయలు పెన్షన్ తక్షణమే అమలు –చేయాలన్నారు. కల్లుగీత కార్పొరేషన్ కు నిధులు కేటాయించి గౌడ యువత ఉపాధికి సహకరించాలని బిసి బందులోగౌడును అన్ని రకాలుగా ఆదుకోవాలని లేనిపక్షంలో –భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గౌడ ఐక్యసాధన సమితి అంబాల నారాయణ గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్. దుర్గయ్య గౌడ్, యువ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, రెస్టారెంట్ బార్, అడ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దా మోదర్ గౌడ్, తాళ్ళ శ్రీశైలం గౌడ్, చీకటి ప్రభాకర్ గౌడ్, సింగం నాగేశ్వర్ గౌడ్, గోద వెంకటేష్ గౌడ్, కేశమోని శ్రీనివాస్ గౌడ్, బంటారం యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో అభివాదం చేస్తున్న విజయ్ కుమార్ గౌడ్, వెంకన్నగౌడ్, బాలరాజుగౌడ్, ఆనంద్ గౌడ్, చిరంజీవులు, నారాయణగౌడ్ తదితరులు

# ఇవిఎం వద్దేవద్దు.. బ్యాలెట్ పేపరే ముద్దు

సోమాజిగూడ, సెప్టెంబర్ 13(నిజం చెప్తాం): ఎన్నికల నిర్వహణలో ఇవిఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) వ్యవస్థ తో ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచే ప్రమాదం ఉన్నదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో నిపుణుల హెచ్చరికలను ఇసిఐ పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో కాన్ స్టిట్యూషనల్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ (సిఆర్ పి సి) జాతీయ కన్వీనర్ సంగటి మనోహర్ అధ్యక్షతన ఇవిఎం వ్యతిరేక జాతీయ ఉద్యమంలో భాగంగా "ఇవిఎం వద్దేవద్దు.. బ్యాలెట్ పేపరే ముద్దు" అనే అంశంపై రౌండ్ టబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డా.గాలి వినోద్కుమార్, బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్, రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు వి.జి.ఆర్. నారగోని, సిఆర్పిన్ న్యాయవాది అమిన్ పిరా, కెలంగాణ సమన్వయకర్త బి.ఎన్.రత్న మీడియాతో మాట్లాడారు. ఇవిఎం హ్యాకింగ్, ట్యాంపరింగ్ లాంటి అడ్డదారుల్లో, అనైతిక, అనాగరిక, అప్రజాస్వామిక పద్ధతుల్లో గెలిచే తీరుకు స్వస్తిపలకాలని సూచించారు. నిస్వార్థ, నిజాయితీ, పారదర్శకత జవాబుదారీతనంతో కూడిన బ్యాలెట్తో ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచే ఎన్నికల కోసం పట్టుపడదాం, ఉద్యమిద్దామని



పిలుపునిచ్చారు. సంగటి మనోహర్ మాట్లాడుతూ ఇవిఎంల ప్రభావం, దుష్ఫలితాలు ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలపై పడటం ఖాయమని, అందుకే వాటిని ఎక్కడేగాని వాడకుండా నిషేధించాలన్నారు. అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలు ఎందుకు ఇవిఎంలు వాడటం లేదో ఒకసారి ఆలోచించాలన్నారు. ఇవిఎం వ్యతిరేక జాతీయ ఉద్యమం అన్ని సమస్యలకు ప్రత్యామ్నాయమని, దీనిని మహొద్యమంగా మార్చుతామని తెలిపారు. సమావేశంలో మాల మహనాడు అధ్యక్షులు చెన్నయ్య, అన్వరన్, మాస్టర్జీ, మహేశ్వర్రాజు, వివిధ రంగాల, వర్గాల ప్రముఖులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

లోకేశ్వరం సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలో వట్టొలి గ్రామానికి చెందిన జనార్దన్, రమేష్ (వేదం స్కూల్ లోకేశ్వరం )వాళ్ల తండ్రి ఇటీవల అనారోగ్యంతొ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ముధోల్ బి ఆర్ ఎస్ సమన్వయ సమితి సభ్యులు మాజీ జడ్పి చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ మరియు బి ఆర్ ఎస్ లోకేశ్వరం మండల అధ్యక్షులు కరిపే శ్యామ్ సుందర్ తో కలిసి పరామర్శించారు.వారి వెంట మాజీ సర్పంచులు దిగంబర్, సాయన్న, సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, సుధాకర్,ప్రవీణ్, భోజరెడ్డి,ప్రకాష్, అమరేందర్,యూనిస్,



సాయన్న పార్టీ కార్యకర్తలు ఉన్నారు

# లోన్ తీసుకున్నారా?.. ఈ మూడు బ్యాంకుల్లో వడ్డీ రేట్లు తగ్గాయి!

ఆర్బీఐ కీలకమైన రెపో రేటులో ఇటీవల ఎలాంటి మార్పులు చేయనప్పటికీ, దేశంలోని మూడు ప్రముఖ బ్యాంకులు తమ వినియోగదారులకు శుభవార్త అందించాయి. తమంతట తాముగా ముందుకు వచ్చి రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను (ఎంసీఎల్ఆర్) సవరించడంతో, వాటితో అనుసంధానమైన గృహ, వాహన, వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. ఈ నిర్ణయంతో ఫ్లోటింగ్ వడ్డీ రేటుపై ఇప్పటికే రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐ భారం తగ్గే అవకాశం ఉంది. బ్యాంకులు తగ్గించిన వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని పొందడం ద్వారా నెలవారీ వాయిదాను తగ్గించుకోవచ్చు లేదా రుణ కాలపరిమితిని కుదించుకోవచ్చు.

# ఊర్కొండ బిజెపి ఆధ్వర్యంలో కోదాడ ప్రధాన రహదారి పై రాస్తారోకో

**- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో**

ఊర్కొండ న్యూస్ 13 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని రైతులు ట్రాన్స్ఫర్ మార్ల కోసం డీడీలు తీసి కొన్ని నెలలు గడుస్తున్న ఈప్రభుత్వం పట్టించుకోకపోవడంతోరైతుల మద్దతుతో ఊరుకొండ మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు జడ్చర్ల కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రావడం జరిగింది.ఆయన మాట్లాడుతూ ఈ మండలంలోని రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ప్రభుత్వం మేలుకొని అందరికీ ట్రాన్స్ఫార్మర్లు వెంబడే అందించాలని లేనియెడల ఏడి ఆఫీసుని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది అదేవిధంగా లైన్లో నిలబడకుండా రైతులకు యూరియాని సప్లై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ



కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు శివ శ్రీను సుందర్ రెడ్డి వెంకటరెడ్డి లక్ష్మణ్ గౌడ్ పార్టీ కార్యకర్తలు రైతులు నాయకులు పాల్గొనడం జరిగింది

# ఫ్రీ మెగా మెడికల్ క్యాంపని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 13( నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్ ని లాంఛనంగా ప్రారంభించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు బ్లడ్ డొనేషన్ క్యాంపు కి మంచి స్పందన వచ్చిందని , వందలాది ప్రజలు ఈ క్యాంపు ని సద్వినియోగపరచుకుంటున్నారని, ఇంత మంచి స్పందన వస్తుందని అనుకోలేదని

ఈ క్యాంపులో 1) కేర్ హాస్పిటల్
2) స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్
3) క్లౌవ్ డెంటల్ హాస్పిటల్,
4) ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్

ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగింది ఉచిత మెడికల్ క్యాంపులు పేద ప్రజలు నివసించే చిల్కానగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం నిజంగా కూడా చాలా అభినందనీయమని చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ విజయ రమేష్ గారికి ట్రస్టీ పుష్పా రెడ్డి కి అదేవిధంగా మేనేజర్ రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇటువంటి మెగా క్యాంపులు చిల్కానగర్ డివిజన్లో రెండు నెలలకు ఒకసారి వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని వారిని విజ్ఞప్తి చేయడం జరిగింది. చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్



మాట్లాడుతూ ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించిన ప్రజలకి దీర్ఘకాలిక పెద్ద సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా వారి ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు కూడా చేస్తామని, కార్పొరేటర్ చెప్పిన విధంగా మూడు నెలలకు ఒకసారి చిల్కానగర్ ప్రాంతంలో మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేస్తానని చెబుతూ మరి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గారికి గవర్నమెంట్ స్కూల్ ప్రిమిసెస్ ని మెడికల్ క్యాంపు కి ఉపయోగించుకునే విధంగా ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పాస్టర్ అసోసియేషన్ పెద్దలు గోనె ఫిలిప్స్, సీనియర్ నాయకులు ఏదుళ్ల కొండల్ రెడ్డి ,చేర్యాల శ్రీనివాస్, బలరాం, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,అబ్బు బాయ్, శ్యామ్, చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బోనగిరి నుండి విచ్చేసిన గురు రమేష్ రాజ్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, అదివో అల్లదిగో, రామాయణ శబ్దం, కృష్ణం కలయసఖి,



శ్రీమన్నారాయణ స్తోత్రం, రఘుకుల తిలక, గోవిందా గోవిందా, నంద కిశోర నవనీత చోర, అయిగిరినందిని, రామ రామ మొదలైన అంశాలను కళాకారులూ సిరి శ్రీ, శ్రీ కీర్తన, చైత్ర ప్రణుతి, బిందు శ్రీ, ప్రవస్తి, నిశిత, వర్షిణి, చైతన్య, జయంత్, నవ్య శ్రీ, జ్యోతిర్మయి రెడ్డి , హిందుశ్రీ, జైస్వి, సయింతిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

# మహిళా సమస్యల పైన ప్రజా విచారణ

షాద్ నగర్ సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) జాతీయ మహిళా కమిషన్, న్యూఢిల్లీ వారు, అందిన ఫిర్యాదు లను త్వరితగతిన సమర్థవంతంగా పరిష్కరించుటకు రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్కే ద్వార్ మహిళ జనసున్వాయి"అనే ప్రజా విచారణ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా లో నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా సంక్షేమ అధికారి పి. ఉదయ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఈ ప్రజా విచారణ కార్యక్రమం 15 సెప్టెంబర్ గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియం రంగారెడ్డి జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్ రాజీమార్గమే రాజ మార్గం

**-ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్**

ఇల్లందు రూరల్ సెప్టెంబర్ 13 నిజం చెబుతాంనేడు జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి. రాజీ మార్గం రాజమార్గమని, కక్షలు, విద్వేషాలతో ఏమీ సాధించలేరన్నారు. రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో వైవాహిక కుటుంబ తగాదాలు, గృహహింస కేసులు, రోడ్డు ప్రమాద



క్లెయిమ్స్, చెక్ బౌన్స్ దావాలు, వాణిజ్య వివాదాలు, ఆస్తి, ఉద్యోగ సంబంధమైన తగాదాలు, రుణ వసూళ్లు, భూమి,ఇల్లు పంపకాలు, భూసేకరణ, భూ ఆక్రమణ, ఇల్లు ఆక్రమణ వంటి పెండింగ్లో ఉన్న ఏ ఇతర సివిల్ కేసులైన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని తాటిపాముల సురేష్ సూచించారు.

# చలో కొత్తగూడెం 14 తారీకు లంబాడీల ఆత్మ గౌరవ ప్రదర్శన ర్యాలీ




ఇల్లందు రూరల్ సెప్టెంబర్ 13 నిజం చెప్తాం చలో కొత్తగూడెం కు టేకులపల్లి మండలం సేవాలాల్ గుడి నుండి రేపు జరగబోయే 14 తారీకున లంబాడీల ఆత్మ గౌరవ ప్రదర్శన ర్యాలీకి టేకులపల్లి మండల ఉద్యోగ సంఘులు అతితంగా, రాజకీయ నాయకుల అతీతంగా, విద్యార్థి సంఘుల అతీతంగా,కుల సంఘాల అతీతంగా,టేకులపల్లి మండలం 36 పంచాయతీ నుంచి 2000 వేల మంది తాగకుండా రావదని సిద్ధగంగా ఉన్నారని పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ధరవత్ ప్రేమ్ చంద్ నాయక్,భూక్యా లాలు నాయక్,మూడ్ హుస్సేన్ నాయక్,దారావత్ తార్య నాయక్, ఇస్లావత్ జగ్న నాయక్,మాలోత్ శివనాయక్, భూక్యా కిషోర్ సింగ్, బోడ పుణ్య నాయక్,వాకుడోత్ హతీరామ్, బానోత్ రవీందర్, మూడ్ వాసు, తేజావత్ రవి, డాక్టర్ పంతులు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో మృతుల కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా

పాలేరు, సెప్టెంబర్ 13 ( నిజం చెపుతాం న్యూస్ ) పాలేరు నియోజకవర్గంలో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల చనిపోయిన కుటుంబాలకు తన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం ఈరోజు అందజేశారు.కూసుమంచి మండలంలో మరణించిన ప్రతి కుటుంబానికి రూ.10,000/- చొప్పున అందజేస్తూ,"బాధలో ఉన్నవారికి భరోసా ఇచ్చే బాధ్యత నాదే," అంటూ తన మనసులోని మమకారాన్ని వెలిబుచ్చారు.ఈ సహాయం మానవతా మన్ననకు మారుపేరుగా నిలుస్తుందని స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబాల సభ్యులు మంత్రి మనసున్న సేవను అభినందించారు.



# భద్రాచలంలో బీజేపీ మండల కార్యాశాల సమావేశం

భద్రాచలం సెప్టెంబర్ 13(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో బీజేపీ మండల కార్యాశాల మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పున్నేం బిక్షపతిమాట్లాడుతూ,పార్టీ కార్యకర్తలు ప్రతి కార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఆయన వివరించిన రాబోయేకార్యక్రమాలు:17.09.2025, జిల్లా అన్నిమండలాలు,మున్సిపాలిటీలలోరక్దాన శిబిరాలునిర్వహణ.18.09.2025%-%ఆత్మనిర్భర భారతవికసిత్ భారత్ అంశంపై మహిళా మోర్చాఆధ్వర్యంలో కార్యక్రమాలు. 21.09.2025%-%యువమోర్చా ఆధ్వర్యంలో నమో మారథాన్.25.09.2025%-%ప్రవాస్ కార్యక్రమం కింద బూత్ స్థాయిలో మొక్కలు నాటడం.27.09.2025%-%ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాల పంపిణీ.28.09.2025%-%విశిష్ట వ్యక్తుల (పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్, అర్జునఅవార్డుగ్రహీతలు)సన్మానం%-%హైదరాబాద్లో.02.10.2025 %-% మహాత్మా గాంధీజీ, లాల్బహదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి.ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని



సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ పసుమర్తి సతీష్, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్ర శేఖర్. కో కన్వీనర్ పేరం ఉపేందర్.శేర్ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్లు బోయిన వెంకన్న.ఉపాధ్యక్షులు అల్లడా వెంకటసుబ్బారావు.సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్ మోహన్ రావు. ఆవుల సుబ్బారావు. ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు. యువ మోర్చా నాయకులు ములిశెట్టి నిఖిల్. అన్నం హరీష్. బూత్ అధ్యక్షులు గంగులకుర్తి రామాచారి. గార్లపాటి శ్రీను. దురుషోజు పాండు రంగా చారి. కెల్లా అప్పారావు. లంకా జాన్సీ. కు. ఉమాదేవి. తదితరులు పాలొగొన్నారు.

# నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీ లు పటిష్టం చేయాలి

**- భవిష్యత్ అంతా గులాబీ జెండా దే**
**- బి.ఆర్.ఎస్.నియోజకవర్గస్థాయి సమావేశం లో నేతలు**

భద్రాచలం సెప్టెంబర్13చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంపట్టణం లోని తెలంగాణ టూరిజం హోటల్ లో బిఆర్ఎస్.భద్రాచలం నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు. మండలాల అధ్యక్ష. కార్యదర్శి ల సమావేశం జరిగింది.ఈ సమావేశం లో రావులపల్లి రాంప్రసాద్. మానే రామకృష్ణ. బోదేబోయిన బుచ్చయ్య లు మాట్లాడుతు నియోజకవర్గ వ్యాప్తంగా.బి.ఆర్ ఎస్.బలమైన రాజకీయ పార్టీగా ఉందని. గెలిచినా ఎమ్మెల్యేపార్టీ మారిన పార్టీ చెక్కుచెదరలేదని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ స్థాయి లో గ్రామ కమిటీ లు.వార్డు కమిటీలు వేసి పార్టీ నిర్మాణం చేయాలనీ అన్నారు.ఈ సమావేశం




లో సీనియర్ నాయకులు సాగి శ్రీనివాస్ రాజు, మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, గంప రాంబాబు, దొడ్డి తాత రావు, ఐనవోలు పవన్ కుమార్, కణితి రాముడు, ఎండీ జానీ పాషా, ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణ చందర్ రావు,సోమిడి నరసింహ రావు, సాంబమూర్తి, జానకి రమణ, శాశగిరి స్వామి, తదితరులు ఉన్నారు

# రాజుపేట కాలనీవాసులకు కరెంటు మీటర్లు శాంక్షన్ చేయాలి

**- ఎన్పీడీసీఎల్ ఏఈకి సిపిఎం వినతి**

భద్రాచలం సెప్టెంబర్ 13(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాష్ట్ర విభజనలో ఏపీలోనిఎటపాక,పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోకి చేర్చిన రాజుపేట కాలనీవాసులకు కరెంటు మీటర్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీసీఎల్ ఏఈ కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా దాదాపు 12 సంవత్సరాల క్రితం భద్రాచలం గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి రాజుపేట కాలనీ ప్రాంతము ఏపీలోని ఎటపాక మరియు పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో చేర్చినారు. అప్పటినుండి కొత్తగా ఇవ్వవలసిన కరెంటు కనెక్షన్ల విషయంలో ఉభయ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ అధికారులు రెండు రాష్ట్రాలకు సంబంధించిన విద్యుత్ లైనులు, ట్రాక్స్ మిషన్ విభజన చేయలేదని చెబుతూ వినియోగదారులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు.కొత్త మీటర్లు ఇచ్చే విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇటు తెలంగాణ అటు ఆంధ్ర అధికారుల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ప్రజలు ఆందోళన



చెందుతున్నారని అన్నారు.గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు ఈ సమస్యపై పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆంధ్ర తెలంగాణ విద్యుత్ ఉన్నతాధికారులు కూర్చుని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి కనక శ్రీ శాఖా కార్యదర్శులు జి నాగలక్ష్మి కాకా రమణ వినియోగదారులు దేవి, కర్రీశివ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# ఆదివాసి హక్కులు-చట్టాలపై సెమినార్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో ఆదివాసి అభ్యుదయ భవన్లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటించిన రోజు సెప్టెంబర్ 13వ తారీకు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆదివాసి హక్కులు చట్టాల పై సెమినార్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావు, ఆదివాసి హక్కులు-చట్టాలపై అవగాహన పై మాట్లాడుతూ ఆదివాసులందరూ ఐకమత్యంతో ఉండి పోరాడాలని [illegible]. ఈ కార్యక్రమంలోమండలనాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ఖణవ గ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్‌గా గద్దల రమేష్

**- నియమక పత్రాన్ని అందిస్తున్న....**
**- టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రితం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం టీపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ని నియమిస్తూ టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం శనివారం ఆయన నివాసంలో నియామక పత్రాన్ని అందజేసినారు ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకపోయినా పార్టీకి కట్టుబడి ఉండి పార్టీ కోసం పనిచేసిన నాకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు గద్దల రమేష్ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ సెల్



అధ్యక్షులు నాగరి ప్రీతంకి ,ఏఐసీసీ అధ్యకులు మల్లికార్జున్ ఖర్గే కి, ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మెన్ రాజేంద్ర పాలు గౌతం కి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య కి ధన్యవాదములు గద్దల రమేష్ తెలిపారు

# అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న వాహనం పట్టివేత

**- డ్రైవర్ పై కేసు నమోదు**

చౌటుప్పల్,సెప్టెంబర్13 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామంఆందోల్ మైసమ్మ గుడి వద్ద జాతీయ రహదారి65 పై శనివారం ఉదయం 5:00 గంటలకు చౌటుప్పల్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలో టిఎస్ 11యుడి 5600 నెంబర్ గల డీసీఎం వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న19ఎద్దులు,35 ఆవులు మొత్తం 54 పశువులను గుర్తించారు.ఈ పశువులను రాజమండ్రి సంతలో కొనుగోలు చేసి హైదరాబాదులోని బహదూర్ పుర తబేలాలకు రలిస్తుండగా చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు.వాహనం డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా నేనవత్ భాస్కర్,మేడిగడ్డ తండా ఆమనగల్,ఓనర్ నేనవత్ నరేందర్,సింగరేణి కాలనీ సైదాబాద్



హైదరాబాద్ అని తెలిసినది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఒక్కసారి వరి వేస్తే ఆరు సార్లు కోత.

**- 17 దేశాలతో పాటు తమిళనాడు, ఒడిశాలో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం**

పాలేరు, సెప్టెంబర్ 13 ( నిజం చెపుతాం న్యూస్ )ఒక్కసారి నాట్లేసి మూడేళ్లలో వరుసగా ఆరు సార్లు పంట కోసుకునే రోజులు రానున్నాయి. ఇలాంటి వరిని 'పెరెన్నియల్ రైస్'(పీఆర్) అంటున్నారు. ఈ విలక్షణ వరి వంగడాలను రూపొందించుకున్న చైనా ఏడేళ్లుగా సాగు చేస్తోంది. ఉత్పత్తి ఖర్చులు 40% మేరకు తగ్గుతాయి. నికరలాభం పెరుగుతుంది.పనిలో పనిగా భూసారం, జీవవైవిధ్యం కూడా పెరుగుతుంది. చైనా తదితర దేశాల్లో ఏటేటా పీఆర్ వరి సాగు విస్తరిస్తోంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) కూడా దీనిపై తాజాగా దృష్టి సారించింది. 'ఫార్మింగ్ సిస్టం' జర్నల్ తాజా సంచికలో భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ షణ్ముగం రాసిన అధ్యయన పత్రం ఆధారంగా ప్రత్యేక కథనంఖర్చులు పెరిగిపోవటం, ఆదాయం తగ్గిపోవటం, నీటి అవసరాలు పెరగటం, భూసారం క్షీణించటం, హరితగృహ వాయువులతో పర్యావరణానికి తీరని హాని జరగటం, ఇవీ ప్రస్తుతం మన దేశంలో వరి వ్యవసాయాన్ని వేధిస్తున్న సవాళ్లు. దాదాపు ఈ సమస్యలన్నిటికీ ఏకకాలంలో చెక్ పెట్టే అద్భుతమైన



'పెరెన్నియల్ రైస్' వంగడాలను చైనా శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ వరి వంగడాలను చైనాలో రైతులు ఏడేళ్లుగా సాగు చేస్తున్నారు.సాధారణంగా వరి పంటను ఒక్కసారి నాటితే ఒక్కసరే పంట చేతికి వస్తుంది. తర్వాత సీజన్‌లో మళ్లీ దున్ని, దమ్ము చేసి, నాట్లు వేసుకుంటున్నాం. ఈ వంగడం ఒక్కసారి నాటితే చాలు. మొత్తంగా చూస్తే పీఆర్ వరుసగా 6 సీజన్లలో తిరిగి పెరిగే వరి పంటను కోసుకోవచ్చు. పటిష్టంగా ఉండే కుదుళ్లు పంట కోసిన తర్వాత మళ్లీ చిగురించి, పిలకలన్నీ మొదటి పంటలాగే ఏపుగా పెరగటం పీఆర్23 వంగడం ప్రత్యేకత.

# అమరజీవి కామ్రేడ్ వడ్డెమానునారయ్య సిపిఐ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి.

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింహా రెడ్డి**

డిండి సెప్టెంబర్ 13, నిజంచెపుతాం:సిపిఐ సినియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ వడ్డెమాను నారయ్య సిపిఐ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని నిబద్దత కలిగిన కమ్యూనిస్టుగా కడవరకు పార్టీలో పని చేసిన నారయ్యను కుటుంబం,పార్టీ కోల్పోవడం తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.శనివారం సిపిఐ మాజీ ఎంపీటీసీ వడ్డెమాను నారయ్య సంస్మరణ సభ ఖానాపూర్ గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ సభకు ముఖ్యఅతిదులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి లు నారయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.కామ్రేడ్ నారయ్య కమ్యూనిస్టు పార్టీలో సామాన్య కార్యకర్త నుండి మొదలు కొని ఖానాపూర్ ఉప సర్పంచ్ గా,తిప్పల్ నేని గౌరారం ఎంపీటీసీగా,వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులుగా పనిచేసారనీ పార్టీలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు.పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ పాల్గొని కార్యకర్తలను తరలించేవారని అన్నారు.నారయ్య క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు నాయకుడని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ సంస్మరణ సభలో సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్,సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి,బొల్లె శైలేష్,శాఖ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కుటుంబ సభ్యులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.సా

# ఆర్. కృష్ణయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాట్ల

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 13..నిజం చెపుతాం న్యూస్.. శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య 72 వ జన్మదినం సందర్భంగా ఆయనకు రామచంద్రపురం నియోజకవర్గం మైనారిటీ, బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాట్ల మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య ఉద్యమ స్ఫూర్తి అందరికీ ఆదర్శ దాయకమని పేర్కొన్నారు. ఆయన చేస్తున్న పోరాటాలకు బీసీ సంఘాలు ఎప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు.



# నేలకొండపల్లిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలంటూ ప్రజల విజ్ఞప్తి

పాలేరు, సెప్టెంబర్ 13 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండల కేంద్రంలో పాత బస్టాండ్ నుండి కొత్త కొత్తూరు వరకు సెంట్రల్ లైటింగ్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లే, పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి డిగ్రీ కాలేజీ వరకు కూడా సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని కోరుతున్నారు.డిగ్రీ కాలేజీ, ఇంటర్ కాలేజ్, బైపాస్ రోడ్డు, అలాగే డబుల్ బెడ్రూం ఇళ్లు ఈ మార్గంలో ఉండటంతో అక్కడ కూడా సెంట్రల్ లైటింగ్ అవసరం ఉ ందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులు, వాహనదారులు, స్థానికుల భద్రత కోసం ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు విన్నవిస్తున్నారు.

# ఆకతాయిల ఆటలు కట్టించండి మహా ప్రభో సి.ఐ కు మురమండ గ్రామస్థుల విన్నపం

తూర్పుగోదావరి జిల్లా (కడియం )సెప్టెంబర్ 13..నిజం చెపుతాం న్యూస్..కడియం మండలంలోని మురమండ గ్రామంలో శు క్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటనతో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు కడియం పోలీస్ స్టేషన్ కు భారీ సంఖ్యలో తరలివెళ్లి గ్రామంలో యువకులు మోటార్ వాహనాలను అత్యంత వేగంగా నడుపుతూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రజలు రోడ్లపై తిరగడానికి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని తిరగాల్సి వస్తుందని, హై స్కూల్ ప్రభుత్వ కళాశాల లో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారని ఆ సమయంలో కొంతమంది యువకులు బైకులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వేగంగా నడిపే వాహన చోదకులు పై తగు చర్యలు చేపట్టాలని గ్రామంలో ప్రశాంతత నెలకొల్పాలని గ్రామస్తులు ఇన్చార్జి సిఐ నాగేశ్వరావు కు ఫిర్యాదు అందజేశారు.



# ఆలేరు పట్టణంలో సేవా పక్షం కార్యశాల

ఆలేరు సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణ కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా,దేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కో-కన్వీనర్ కంతుల శంకర్,పట్టణ కన్వీనర్ అయిలి సందీప్ గౌడ్ మరియు మండల కన్వీనర్ శేతత్వం అర్చన ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యశాలలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ఉ పాధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ విమోచనలో భారతీయ జనతా పార్టీ (అప్పుడు జనసంఘ్) కీలకపాత్ర పోషించిందని,రజాకారులపై పోరాటాలు చేస్తూ తెలంగాణ ప్రజలతో మమేకమై ఉద్యమాన్ని ముందుకు నడిపిందని పేర్కొన్నారు.అదేవిధంగా నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు,స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు మరియు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండా ఎగురవేసి,అమరులైన




వీరులకు ఘన నివాళులు అర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్,మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్,జిల్లా కార్యదర్శి కామటికారి కృష్ణ,జిల్లా కౌన్సిలర్ వడ్డెమాన్ నరేందర్,ప్రధాన కార్యదర్శులు ఎలగల వెంకటేష్,అంకిరెడ్డి శ్రీనివాస్,శేతత్వం అమరేందర్,కార్యదర్శులు బైరి మహేందర్ గౌడ్,కళ్లెం రాజు గౌడ్,ద్వారపు రమణ,సుక్క రాజు,ఎగ్గిడి సంపత్,శ్రీకాంత్,గురం నర్సింహులు,పరశురాములు,పడమటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా కీర్తి చేకూరి బాధ్యతల స్వీకరణ

తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)సెప్టెంబర్ 13..,నిజం చెపుతాం న్యూస్..శనివారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. అర్చకులు, వేద పండితులు నూతన కలెక్టర్ కి వేద ఆశీర్వచనాలు అందచేసి, శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించి ప్రసాదం అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ .... ప్రతిష్టాత్మక తూర్పుగోదావరి జిల్లాకు కలెక్టర్ గా రావటం సంతోషదాయకంగా ఉందని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ, జిల్లా అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



# ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అములు చేస్తాం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్**

బాపట్ల( నిజం చెపుతాం )రాష్ట్ర ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు పకడ్బందీగా అములు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని,అంతకు ముందు అనంతపురము జిల్లా లో 18 నెలల పాటు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వము అములు పరిచే సంక్షేమ పథకాలు పకడబందీగా అములు చేయడం జరుగుతుందన్నారు.ప్రజలకు కావలసిన ప్రతి సౌకర్యాన్ని చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశాలు హాల్స్, రెవెన్యూ శాఖ పరిధిలో పలు విభాగాలు మరియు సి పి ఓ,%చీ×జ%, ల్యాండ్ %డ% రికార్డ్స్,ఆర్ డి ఓ కార్యాలయాలు,కలెక్టరేట్ ఆవరణలోని పరిసరాలు పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు చూచనలు జారీ చేశారు.అంతకుముందు కలెక్టరేట్ కు



చేరుకున్న కలెక్టర్ గారికి జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జునరావు,వేదపండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ,కొండయ్య కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలసి బొకే లు అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

రామగుండం ఆర్ సి, సెప్టెంబర్ 13,( నిజం న్యూస్) సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొగ్గు రవాణా మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ మానవ మనుగడ కోసం ప్రకృతిని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని,మనం నాటే మొక్కలు వృక్షాలుగా మారి భవిష్యత్ తరాలకి ప్రాణవాయువును ఇస్తాయని అదే విధంగా వాతావరణ సమతుల్యతను కాపాడుతాయని అనేక జీవ జాతులకు ఆవాస కేంద్రాలుగా.. మారుతాయని తెలియజేస్తూ.. సింగరేణి బొగ్గును తీసే ప్రక్రియలో భాగంగా మరియు బొగ్గును రవాణా చేసే ప్రక్రియలో భాగంగా,కొంత ప్రకృతికి విఘాతం అవుతుంటుంది.దాన్ని పూడ్చడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా,కనీసం మనిషికి 100 మొక్కలు నాటి, సింగరేణి పరిసర ప్రాంతాలను హరిత వనాలుగా,స్వచ్ఛమైన ప్రాణవాయును ఇచే ప్రకృతి వనరులు మార్చాలని ఆశించారు. ఈ సందర్భంగా,డీ.జి.ఎం ఫారెస్ట్ బానోత్ కర్ణ ఆధ్వర్యంలో..ఆర్జీ-వన్ ఏరియా స్థానిక ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్ దగ్గర ఉన్నటువంటి దుర్గామాత గుడి ప్రాంగణంలో ఉన్నటువంటి గార్డెన్ లో కొబ్బరి మొక్కలు నాటి,ప్రకృతి మరియు పర్యావరణాన్ని కాపాడడం మన బాధ్యత అని సందేశాన్ని అందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గ వెంట,ఆర్జీ-వన్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ లలిత్ కుమార్,సిఎండీ ఆఫీస్ నుండి,ఏజీఎం క్వాలిటీ,డిజిఎం క్వాలిటీ హరి సింగ్,మరియు కెమిస్ట్ మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



# లోక్ అదాలత్‌లో 9180 కేసులు పరిష్కారం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం)**




జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి టౌన్ లో మరియు ఆత్మకూరు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత గారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో సివిల్ కేసులు 26, క్రిమినల్ కేసులు 2624, ప్రీ లిటిగేషన్ కేసులు 6530 మొత్తం 9180 కేసులు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి. రజని, సీనియర్ సివిల్ జడ్జ్ జి కలర్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ టి కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. అశ్విని, సీనియర్ న్యాయవాదులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు, సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన:

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 13, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్లజిల్లా, తంగల్లపల్లి మండలం టీజీటిడబ్ల్యూఆర్డీసీ (మహిళా) కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తాడూర్, లక్ష్మీపూర్ గ్రామంలో 2వరోజు సైబర్ మోసాలు, సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబర్ క్రైమ్ విభాగం నుండి శ్రీకాంత్ హాజరై, గ్రామస్తులకు సైబర్ మోసాల వలల్లో చిక్కుకోకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకో వలసిన భద్రతా చర్యల గురించి వివరణ ఇచ్చారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, డిజిటల్ ఛీటింగ్‌లను గుర్తించి వాటికి స్పందించే విధానం గురించి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్



వాణిశ్రీ, కళాశాల అధ్యాపకులు ఎల్ అనుష, ఎం. సంధ్యారాణి, సుమతి, శారీరక విద్యాబోధకులు (పిడి)పాల్గొన్నారు.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందించడంతో పాటు, వారు నేర్చుకున్న సమాచారాన్ని ఇతరులతో పంచుకుంటామని తెలియజేశారు.

# యూరియా దొరకక రైతు ఆత్మహత్య యత్నం

**- 108 అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలింపు**

కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 13(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని బూరుగుగుంపు గ్రామానికి చెందిన రైతు మల్లెల నర్సయ్య యూరియా ఎరువు దొరకక పంట నష్టం వాటిల్లిందని ఆవేదనతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.అతని పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్ మమతా అత్యవసర చికిత్స అందించి ప్రాణాపాయం నుండి బయటపడేలా చేశారు. అనంతరం 108 అంబులెన్స్‌లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు



తెలిపారు.గ్రామస్థుల సమాచారం మేరకు, యూరియా ఎరువు లభించక పంట నష్టం వాటిల్లుతుందనే ఆవేదనతో నర్సయ్య ఈ తీవ్ర చర్యకు పాల్పడ్డారని చెబుతున్నారు. ఈ ఘటన రైతాంగ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బొడ్డెమ్మ సంబరాలు

తొర్రూర్ టౌన్ సెప్టెంబర్ 13(నిజం చెపుతాం) తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో బొడ్డెమ్మ సంబరాలు మొదలైంది బొడ్డెమ్మ అనేది తెలంగాణలో ఒక సాంప్రదాయ రకమైన పండుగ. ప్రధానంగా యువతులు జరుపుకుంటారు. బొడ్డే అనే పదం చిన్నమ్మాయి అని అనువదిస్తుంది. మరియు బతుకమ్మ మాతృత్వాన్ని ప్రతిబింబించే పండుగలాగా తెలంగాణలో పెరుగుతున్న ఆడవారి సారాంశానికి ఈ పండుగ అంకితం చేయబడింది. బొడ్డెమ్మ మట్టితో పూలతో సంబంధం ఉన్న పండుగ. బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల ముందు బొడ్డెమ్మ పండుగను ఇలా జరుపుకుంటారు పుట్టమట్టిని తెచ్చి పీట మీద పుదించి ఎర్రమట్టితో అలికి తెల్ల పిండితో ముగ్గు వేసి గౌరమ్మని చేసి రోజుకో నైవేద్యం పెట్టి ఆడవారందరూ కలిసి బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆటలాడుతారు. ఇలా ఏడాదికి ఒకసారి చేస్తే దేవాను దేవతలు మన ఇండ్లకు వస్తారనే తెలంగాణ ప్రజల నమ్మకం. ఇందులో భాగంగా




తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రం భగత్ నగర్ కాలనీలో బొడ్డెమ్మ సంబరాలు మహిళలు జరుపుకున్నారు శ్రావణి, శ్రీవాణి, సంధ్య, చంద్రకళ, లక్ష్మి, నాగమణి, సుజాత, రాణి, నిర్మల, సుభాషిని, ధనలక్ష్మి, నీరజ, సుభద్ర, అనసూయ, శోభ, మహిళలు పాల్గొన్నారు

# ప్రణాళిక బద్ధంగా రైతులందరికీ యూరియా సరఫరా చేయాలి

**- సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన అధికారులు**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 13( నిజం న్యూస్ )శనివారం రోజు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో ఏవో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ మండలంలోని ఆరు రైతు వేదికల ద్వారా రెండు సొసైటీల ద్వారా యూరియా సరఫరా చేయడం జరుగుతుంది మండలంలోని అన్ని గ్రామాల రైతుల వివరాలు సేకరించి ఇప్పటివరకు ఎంతమంది రైతులకు యూరియా అందింది ఇంకెంత మంది రైతులకు పూర్తిగా అందలేదు అందరి వివరాలు లిస్ట్ తయారు చేసి ఇప్పటివరకు యూరియా అందని రైతులందరికీ యూరియా అందజేయాలి అర ఎకరం ఒక్క ఎకరం ఉన్న రైతులకు ఒక బస్తా యూరియా అందితే వారి పేర్లు లిస్ట్ లో నుంచి తొలగించాలి ఇప్పటివరకు తీసుకొని రైతులకు మరియు ఎక్కువ భూమి ఉన్న రైతులకు ముందుగా సరాపర చేయాలి తదుపరి మిగతా ఉన్న రైతులందరికీ అందించడం జరుగుతుంది గ్రామస్థాయిలో ఉన్న సిబ్బంది క్రమబద్ధంగా రైతుల వివరాలు లిస్టు తయారు చేసి అన్ని వాట్సప్ గ్రూపులలో సమాచారాన్ని అందించాలి ప్రతి గ్రామంలో పబ్లిక్ ఏరియాలో పోస్టర్స్ అంటించాలి ప్రతి గ్రామంలో లిస్టులో ఎవరి పేరు అయితే ఉంటుందో వారు మాత్రమే యూరియా తీసుకోవడానికి వచ్చే విధంగా మరియు ఏ రోజు స్టాక్ వస్తుందో పంపిణీ చేస్తామో వారి పేర్లు అన్ని వివరాలు ఈ విధంగా అన్ని గ్రామాల్లో ఉన్న రైతులకు సమాచారం అందించాలి ఏ ఒక్కరు కూడా వారి పనిని నష్టపరచుకొని లైన్లో నిలబడి నిరుత్సాహానికి గురికాకుండా ఉండాలని ఈ విధంగా కోరడం జరుగుతుంది గతంలో ఆధార్ కార్డుల ద్వారా యూరియా సరాపర చేస్తే తీసుకున్న వారే మరలా తీసుకున్నారు కొంత మంది రైతులకు యూరియా అందలేదు కాబట్టి ఇప్పటినుండి పట్టా పాస్ బుక్ వివరాల ద్వారా ఎవరికి ఎంత భూమి ఉందో వారి వివరాలు సేకరించి వారికి సరిపడేంత ఎరువులను అందించాలని ఈ సమావేశం ద్వారా తెలియజేయడం జరుగుతుంది ఈరోజు నుండి నర్సంపేట బైపాస్ లో ఉన్న రైతు వేదికలో ఎరువులు సరాపర చేయబడవు హైవే అయినందున వాహనదారులకు మరియు రైతులకు ప్రమాదకరంగా ఉన్నందున ఈ విధంగా మార్చడం జరిగింది

# మనకెందుకులే అనుకోకుండా.. సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా





రామగుండం సెప్టెంబర్ 13, (నిజం న్యూస్)చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించండి: గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్.రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ,లెనిన్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంరామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ ఆదేశాల మేరకు,గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణ లో.. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున,రాం నగర్, సీతానగర్,మల్లికార్జున్ నగర్,కృష్ణ,లెనిన్ నగర్,2ఏ మోరి,ఆర్ సి ఓ క్లబ్ ప్రాంతలలో..80 మంది సిబ్బంది తో 08 టీమ్ లను ఏర్పాటు చేసి,మధ్యాహ్నం సమయంలో..ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించి,ఈ ప్రాంతం లలో ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తుల చెక్ చేయడం జరిగింది.సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించడం అదేవిదంగా,ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేయడం జరిగింది.అనంతరం అక్కడి స్థానికులతో ఏసీపీ, సీఐ మాట్లాడి ఆ ఆ ప్రాంతంలో ఉన్న, సమస్యల గురించి తెలుసుకొని అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి గోదావరిఖని ఏసీపీ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ఇతర రాష్ట్రాల,ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతం లో నివాసం ఉంటున్నారు.కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు,ఎక్కడ నుండి వచ్చారు,గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు,ఆధార్ వివరాలు తెలుసుకోవాలి అన్నారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి,మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని,వారితో పాటు, గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత,ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని,మీ కాలనీలో కానీ,ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా,వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే,వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.కాలనీవాసులందరూకలిసి,తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి,రవీందర్ లు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు,ఎస్సై రమేష్,భూమేష్,అనూష, టీజీ ఎస్పి ఎస్ ఐ లు నవీన్,రాజేష్,వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టీజీ ఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి క్యాబినెట్ ప్రతిష్టాపనకు హాజరైన మాజీ ఎంపీ మాలోతు కవిత





**- పాఠశాల ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రమాణ స్వీకారం**

**-అభినందనలు తెలిపిన తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జీ ఎం చేతన్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 13 (నిజాం న్యూస్ )జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ లో ఇన్వెస్టిచర్ కార్యక్రమానికి మాజీ ఎంపీ, బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత ముఖ్యఅతిథిగా హాజరై స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్ లో విజయం సాధించిన విద్యార్థులకు బ్యాడ్జిలను అందించి పదవులతో ప్రమాణస్వీకారం చేయించారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కవితమ్మ మాట్లాడుతూ లిగెలుపొందిన విద్యార్థి నాయకులు క్రమశిక్షణతో ఉంటూ చదువుల్లో, ఆటల్లో బాగా రాణించాలన్నారు. అలాగే నాలుగు హౌస్ ల్లోని విద్యార్థులు స్నేహపూర్వకంగా ఆరోగ్యకరమైన పోటీతో పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. తను కూడా ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజీలో చదివానని, మహబూబాబాద్ పట్టణంలో నాణ్యమైన విద్యాసేవ అందిస్తున్నందుకు శ్రీ చైతన్య మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఎలక్షన్స్ లో విజయం సాధించిన హెడ్ బాయ్ దిలీప్ కుమార్ , హెడ్ గర్ల్ నసీమా, స్పోర్ట్స్ కెప్టెన్ కార్తీక్ నాయక్, సిసిఏ కెప్టెన్ బిందుప్రియ, డిప్యూటీ హెడ్ బాయ్ శ్రీతన్, డిప్యూటీ హెడ్ గర్ల్ అక్షర, మొగల్స్ హౌస్ కెప్టెన్ హేమంత్ ,వైస్ కెప్టెన్ నిహారిక ,సీజర్స్ కెప్టెన్ సాయి వర్షిత్, వైస్ కెప్టెన్ తులసి ప్రియ, కింగ్స్ కెప్టెన్ వర్షిత్ మౌర్య, వైస్ కెప్టెన్ సహస్ర చౌహాన్, పారోస్ కెప్టెన్ తనీష్ , వైస్ కెప్టెన్ శ్రీకృతి లను కవితమ్మ ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి గౌతమి, జోనల్ పి ఈ టీ నాగరాజు తదితరులు అభినందించారు.విద్యార్థులతో పాటు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మదార్, డీన్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ప్రైమరీ ఇన్చార్జిలు షహనాజ్, ప్రవల్లిక, ఏవో సుధాకర్, పిఈటిలు యాకయ్య ,రాకేష్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి దిక్సూచి ఉపాధ్యాయవృత్తి,





**- అ.. ఆ. ల సారుకు పాదాభివందనం**

**- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్,13 (నిజాం న్యూస్ )ఈప్రపంచానికి ఉపాధ్యాయ వృత్తి దిక్సూచి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నాడు. తనకు అఆలు దిద్దించిన చిన్ననాటి గురువు పంజాల నారాయణను కలిసి ఆత్మీయ సన్మానం నిర్వహించాడు. జంగిలిగొండ గ్రామంలోని ఆయన స్వగృహానికి శాలువకప్పి నూతన వస్త్రాలు, పండ్లు సమ్పర్పించి పాదాభివందనం చేశారు. తొంభై ఏండ్ల వయస్సులోనూ నారాయణ తన శిష్యుడిని ఆప్యాయంగా పలకరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని వ్యవస్థలనూ తయారుచేసే ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమమైందని అన్నారు. భావిభారతాన్ని తరగతిగదిలో నిర్మించే ఉపాధ్యాయులకు ప్రపంచం ఎప్పుడూ ఋణపడే ఉంటుందని అన్నారు. దురదృష్టవశాత్తు రానురానూ ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ప్రైవేటీకరణ కారణంగా గురుశిష్యుల బంధం కాస్తా వ్యాపారాత్మక ధోరణిలో కొనసాగుతోందని ఆందోళ వ్యక్తంచేశారు. గురువుల పట్ల గతంలోని గౌరవ మర్యాదలు ప్రస్తుత సమాజంలో తగ్గాయని ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని అవాంతరాలు దాటుకుంటూ భవిష్యత్తును అంచనావేస్తూ నవీకరణతో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు సదాస్మరణీయులని కొనియాడారు. ప్రతి విద్యార్థి తన జీవితంలో అక్షర దీపం వెలిగించిన గురువులపట్ల వినయంతో ఉండాలని సూచించారు. ఉన్నత విలువలతో కూడిన కూడిన చదువు, సంస్కారం మనల్ని వున్నతులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ప్రపంచానికి సూర్యుడు వెలుగునిస్తే ఉపాధ్యాయులు జ్ఞానంతో జీవితాన్ని ఇస్తారని అన్నాడు. ఇంకా ఈకార్యక్రమంలో పంజాల నారాయణ కుటుంబసభ్యులతో పాటు ధరంసోత్ నారాయణ్ సింగ్, గంగాదరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.